76809 94755 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18







# రాజధాని వార్తలు

Voice of Voiceless

రాజధాని వార్తలు దినపత్రికలో పనిచేయుటకు సబ్ ఎడిటర్లు, రాష్ట్రవ్యాప్తంగా ఎడ్వర్టైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, రిపోర్టర్లు కావలెను అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
76809 94755
rajadhanivartalu1@gmail.com

అమరావతి సంపుటి : 4 సంచిక 5, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ ' రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 22 - ఆదివారం 28 అక్టోబర్, 2018

వివరాలు 2లో...  విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ విశ్లేషణ

వివరాలు 3లో...  నోబెల్ మహిళా శాస్త్రవేత్తలు

వివరాలు 4లో...  ఆన్‌లైన్ జోరు...

వివరాలు 4లో... 

మేడి పండు మనస్తత్వం

## ఎన్నికల ముందు 'మహాలక్ష్మి'



- అమలుకు ప్రభుత్వం కసరత్తు
- ప్రణాళికలను రూపొందిస్తున్న శిశుసంక్షేమ శాఖ

**రాజధాని వార్తలు, అమరావతి :** ఆడపిల్లలు తల్లిదండ్రులకు భారం కారాదని ప్రభుత్వాలు అనేక పథకాలు రూపొందిస్తున్నా.. అమలు జరగడంలేదు. గత ప్రభుత్వ హయాంలో 'బంగారు తల్లి'గా అమలైన పథకాన్ని తెలుగుదేశం ప్రభుత్వం 'మా ఇంటి మహాలక్ష్మి 'గా ప్రవేశపెట్టినప్పటికీ నాలుగున్నరేళ్ల కాలంలో అములుకు నోచుకోలేదు. ఎన్నికలు సమీపిస్తున్నందున దీన్ని అమలు చేయాలని మంత్రివర్గం కసరత్తు చేస్తోంది. పథకం అమలు చేసేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు విధివిధానాలను రూపొందిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మహిళా సంఘాలు ఈ పథకం అమలు చేయాలని ప్రభుత్వంపై పోరాటం చేస్తూన్నారు. ఈ పథకం అమలు జరిగితే ఆడపిల్లలున్న ప్రతి కుటుంబానికి అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఇరవై ఏళ్ల వయస్సు వచ్చే వరకు పలు దశల్లో కలిపి మొత్తంగా రూ. 55 వేలు ఒక్కో యువతికి అందే అవకాశం ఉంటుంది. 1996లో గర్ల్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్ పథకాన్ని తీసుకొచ్చిన ప్రభుత్వం నిర్వహణ లోపం కారణంగా సరిగా అమలు పరచలేకపోయింది. తదనంతర కాలంలో ఇదే పథకంలోని పలు అంశాలు సవరిస్తూ అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేసినా ఫలితం దక్కలేదు. 2003, 2005 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం ప్రీమియం చెల్లింపులో జాప్యం చేయటంతో లబ్దిదారులకు ఎదురుచూపులే మిగిలాయి. 2014 లో అమల్లోకి తీసుకొచ్చిన 'బంగారుతల్లి' పథకం సైతం పలు దశల్లో చెల్లింపులు చేసేలా ప్రక్రియలు ఉండటంతో విఫలమైంది. ప్రస్తుతం మా ఇంటి మహాలక్ష్మి పథకం పూర్తిస్థాయిలో లబ్దిదాయిలకు చేరేలా అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రభుత్వం

- మిగతా 2 లో

# పత్రికల పట్ల ప్రభుత్వం బాధ్యత ఇదేనా?

'నేను ఎవరికీ భయపడను కానీ పత్రికలకు మాత్రం భయపడతాను' అని భారతదేశ తొలి ప్రధానమంత్రి, నవభారత నిర్మాత జవహర్‌లాల్ నెహ్రూ అన్నారు. కానీ ఇప్పుడు కేంద్రప్రభుత్వం గాని, ఏ రాష్ట్రప్రభుత్వం గానీ ఇలాంటి దృక్పధంతో లేవు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫోర్త్ ఎస్టేటుగా పరిగణించబడే పత్రికారంగాన్ని శాసించేతీరులో, భయపెట్టేతీరులో ఉండటం చాలా విచారకరం. తమ ప్రభుత్వాలను ఏపత్రికా విమర్శించకుండా పత్రికలు ఎప్పుడూ పొగుడుతూ ఉండాలనే మనస్తత్వం ఈ కేంద్ర, అన్ని రాష్ట్రప్రభుత్వాలది. ఈధోరణి ఏమాత్రం అనుసరణీయం కాదు, ఆరోగ్యకరమూ కాదు. ఏపత్రికలు అయినా తమను ఎందుకు విమర్శిస్తున్నాయి అని అలోచించి ఆ విమర్శను పరిగణనలోకి తీసుకుని, ప్రభుత్వ అధినేతలు ఆత్మవిమర్శ చేసుకుని తమతప్పు దిద్దుకోవడం మంచి ప్రభుత్వాల లక్షణం. ఇవేవీ లేకపోగా, తమను విమర్శించిన పత్రికల పట్ల ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వకుండా సాచివేత ధోరణి ప్రదర్శిస్తున్నాయి. ప్రజల కళ్ళకు గంతలుకట్టి, తమ ప్రభుత్వాలకు బాకాలు ఊదే పత్రికలకు, చానెళ్లకు ప్రభుత్వ ప్రకటనలలో సింహభాగం ఇస్తున్నాయి. ఇది 'నావీపునువ్వుగోకు, నీవీపునేనుగోకుతా' అనే ఉభయులకూ ఉపయోగపడే పద్ధతితప్ప మరొకటికాదు. ఎటువంటి ద్వేషంలేకుండా, ప్రజాశ్రేయస్సు మాత్రమే పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వ విధానాలలో తమను విమర్శించే పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వకుండా మొండిచెయ్యి చూపిస్తూ సవతితల్లిలా ప్రవర్తిస్తున్నాయి ఈకేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు. కొన్ని పత్రికలు తమను ఒక విషయంలోఎందుకు ఉబ్బేస్తుంది, ఇంకో పత్రిక అదేవిషయంలో తమను ఎందుకు విమర్శిస్తోంది అనేఆలోచన, పరిశీలన ప్రభుత్వపెద్దలకు ఉండాలి. అలా కాకుండా తమను ఆహా, ఓహో అని పొగిడే పత్రికలకు కోట్లాది రూపాయల ప్రకటనలు ఇస్తూ, తమను విమర్శించే పత్రికలకు అసలు ఏప్రకటన ఇవ్వకుండా, ఎప్పుడైనా ఇస్తే ఎంగిలి మెతుకులు విదిలించినట్లు అతి తక్కువ



మొత్తంలో మాత్రమే ఇస్తున్నాయి ఈప్రభుత్వాలు. సహజంగా ఏతల్లి అయినా తనపిల్లల్లో కొంచెం బలహీనంగా ఉన్నపిల్లవాడికి కొంచెం తిండిఎక్కువ పెడుతుంది. వాడిక్షేమం చూస్తుంది. కానీ ఈప్రభుత్వాలు కుంతీదేవి బలంగా ఉన్న తనకొడుకు భీముడికి మిగతా కొడుకుల కంటే ఎక్కువ తిండిపెట్టినట్లు ఆర్థిక సంపత్తి బలంగా ఉన్న పెద్దపత్రికలకు ప్రభుత్వ ప్రకటనల రూపంలో, పన్నుల చెల్లింపుదారులైన ప్రజల డబ్బును కోట్లాదిరూపాయిలు ధారాదత్తం చేస్తున్నాయి. బలహీనంగా ఉన్న చిన్న పత్రికల వైపు కన్నెత్తి కూడా చూడ్డంలేదు. సమాజంలో ఉన్న అన్ని వర్గాల సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత. పత్రికా రంగం కూడా సమాజంలో ఉన్న ఒకవర్గమే. ప్రభుత్వాలు కుటుంబపెద్దల్లా, సమాజంలోని అన్ని వర్గాలను ఒక తండ్రిలా ఆదరించాల్సింది పోయి చిన్న పత్రికల పట్ల ఇలాంటి సంకుచిత ధోరణులను ప్రదర్శించడం ఏమాత్రం మంచిది కాదు. ప్రభుత్వాల పాలన పట్ల తమ ఆలోచనలను, ప్రభుత్వాల కార్యక్రమాల పట్ల తమ అసంతృప్తిని ప్రతిబింబిస్తూ ప్రజలు చెప్పిన మాటలనే యధాతథంగా విమర్శలరూపంలో ధైర్యంగా ప్రభుత్వాల దృష్టికి తెచ్చే పత్రికలను ప్రశంసించాల్సింది పోయి, వాటి పట్ల కక్షపూరిత ధోరణితో ప్రవరించడం ఏప్రభుత్వానికీ మంచిదికాదు. రేపు రాబోయే ఎన్నికల్లో తమను ఆహా, ఓహో అనిపొగిడే పత్రికలు ఇప్పుడు అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వానికీ ఓట్లువెయ్యవు, ఆప్రభుత్వాలను మళ్ళీ అధికారంలో కూర్చోబెట్టలేవు. వాళ్ళ ఓట్లు మహా అయితే ఎన్ని ఉంటాయి? అలాంటి పత్రికలు మహా అయితే చేసేదేంటి? ప్రభుత్వాధినేతల్ని వాళ్ళేదో ప్రజలను ఉద్ధరించడానికి దిగివచ్చిన దేవతల్లాగా వాళ్లకు బాకా ఊదడం, వాళ్ళే మళ్ళీ తమ ప్రభుత్వాలను ఏర్పరుచు కోవడానికి వీళ్ళు ఉడత సాయం చేయడం.ప్రధానమంత్రి అంటే ప్రజలకు ప్రధాన సేవకుడిలా ఉండాలి. ముఖ్యమంత్రి అంటే ప్రజలకు ముఖ్యసేవకుడిలా ఉండాలి. కానీ అధికారంలో ఉన్నప్పుడు వాళ్ళను కలవడానికి ప్రజలు తాము ఉండేచోటు నుండి ఎన్ని పాదయాత్రలు చేసినా ఆప్రభుత్వ పెద్దల దర్శన భాగ్యం కలగదు. ఆ ప్రభుత్వాధి నేతల చుట్టూ ఎన్నో దుర్భేధ్యమైన రక్షణ వలయాలు. కానీ అధికారం కోల్పోయాక విచిత్రంగా అదే ప్రజలను తామే ఉద్ధరించబోతున్నట్లు ప్రజల వద్దకు వీళ్ళు పాదయాత్రలు చేస్తారు. అప్పుడు నేను మీప్రధానసేవకుణ్ణి, మీ ముఖ్యసేవకుణ్ణి అని సన్నాయి నొక్కులు నొక్కుతారు. ఈ ప్రభుత్వాలకు తమను ఎన్నుకున్న ప్రజల పట్ల ఎంత బాధ్యత కలిగి ఉండాలో అన్ని పెద్ద,చిన్నపత్రికల పట్ల కూడా అంతే బాధ్యత కలిగి సమవర్తిలా ప్రవర్తించాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విషయాని కొస్తే పూర్వ జర్నలిస్ట్ కాలవ శ్రీనివాసులు సమాచారమంత్రిగా ఉన్నారు. ఆయనకు ఒకపత్రిక నిర్వహణలో ఉన న్నిఅన్ని సాధక బాధలూ తెలుసు. ఆయనకు ముఖ్యమంత్రి దగ్గరచనువు ఎక్కువ కూడా. చిన్న పత్రికల దయనీయ స్థితిని ఆయన ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావించి వాటికి న్యాయం జరిగేలా చేస్తారని ఆశించడంలో ఏమాత్రం తప్పు లేదు. చిన్న పత్రికలను బతికించడమేకాదు, అవిబట్టకట్టేలా చూడ్డం ఆయనబాధ్యత. ఒక రెండు రూపాయల ధరఉన్న ఒకచిన్న దినపత్రికను తేవడానికి ఒకకాపీకి సుమారు ఎనిమిది, పది రూపాయిలు ఖర్చు అవుతున్న ఈపరిస్థితుల్లో అలాంటి చిన్న పత్రికలను ఎంతో పెద్దమనసుతో ఆదుకుని వాటికి కూడా ప్రభుత్వ ప్రకటనలు ఇస్తేనే అవికూడా మనగలుగుతాయి. అంత పెద్ద మనసు చేసుకుని వాటికి సహాయపడటానికి ప్రభుత్వపెద్దలకు ఎలాంటి రాగద్వేషాలు ఉండకూడదు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న చిన్నపత్రికలకు ఊపిరులూదండి. పెద్ద పత్రికలకు ఇచ్చినట్లే అన్ని చిన్న పత్రికలకు కూడా ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వండి. ఆలా ఇవ్వడం వలన చిన్న పత్రికలు ఆర్థికంగా స్వావలంబన కలిగి ఉండటమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించగలిగే పరిస్థితిలో ఉంటాయి. ప్రభుత్వాధినేతలూ, ఒకసారి ఆలోచించండి.


- హరిణాంక్


## 8న ప్రపంచ ఆయుర్వేద సదస్సు



డా.డి శేష సత్యనారాయణ

**రాజధాని వార్తలు, విశాఖపట్నం :** ప్రపంచ ఆయుర్వేద సదస్సు అహ్మదాబాద్‌లో జరగనుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాంతీయ సమన్వయ కర్త డా.డి.శేష సత్యనారాయణ తెలిపారు. డిసెంబరు 14 నుండి 17 వరకు జరిగే ఈ 8వ సదస్సులో 5 లక్షల సందర్శకులు చూడనున్నారు. దాదాపు 400ల స్టాల్స్‌లో ప్రాంతీయ, అంతర్జాతీయ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ సదస్సుకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ఆయుర్వేద ప్రాక్టీషనర్లు, ప్రజలు పాల్గొననున్నారు. 4000 మంది ప్రతినిధులు వివిధ వర్క్‌షాప్‌లు, ప్లీనరీ సమావేవాలు (20) నిర్వహించనున్నారు. ఆరోగ్యమే ప్రధానాంశంగా ఈ సదస్సును నిర్వహించనున్నారు. వివిధ వ్యాధులకు ఆయుర్వేదంలో ఉన్నటువంటి చికిత్సల గురించి అనేక ఉపన్యాసాలు, చర్చలు ఇక్కడ జరగనున్నాయి. భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆయుర్వేద ఫౌండేషన్ ఈ సదస్సును నిర్వహిస్తుంది.



విద్యుద్దీపలకరణలో అమ్మవారి ఆలయం, (ఇన్‌సెట్‌లో) ఈవో వి.కోటేశ్వరమ్మ

## అత్యంత ఘనంగా దసరా శరన్నవరాత్రులు

**రాజధాని వార్తలు, విజయవాడ :** దసరా శరన్నవరాత్రులు అత్యంత ఘనంగా శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది. గురువారం సాయంత్రం 6 గంటలకు గంగా సమేత దుర్గామల్లేశ్వరస్వామి ఉత్సవమూర్తులు హంస వాహనంపై కృష్ణానదిలో విహరించారు. ఇంద్రకీలాద్రిపై నుండి ఉత్సవమూర్తులు దుర్గాఘాట్‌కు భక్తుల జయజయధ్వానాలు, మేళతాళాలు, బేతాళనృత్యాలు, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా తరలి వచ్చారు. దసరా ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు జరిగే నగరోత్సవం అర్జునుని వీధి నుంచి బయలుదేరి వినాయకుడి గుడి మీదుగా ఇంద్రకీలాద్రి కొండ మీదకు నగరోత్సవం దుర్గా ఘాట్‌కు చేరుకున్నది. అత్యంత రమణీయంగా, కన్నులపండుగగా తేప్పోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, జిల్లా పరిపాలన యంత్రాంగం, పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. వీటికి తోడుగా ఇరిగేషన్, ఫిషరీస్, అగ్నిమాపక, విపత్తుల నిర్వహణ సంస్థ తదితర అన్ని సమన్వయ శాఖల ఆధ్వర్యంలో తెప్పోత్సవం కోసం చక్కగా నిర్వహించారు.

**కొండపై ఉత్సవాల నిర్వహణ**

ఇంద్రకీలాద్రి కొండపై దసరా ఉత్సవాల నిర్వహణ చాలా బాగుందని స్థానికుల వివరించారు. ఆలయ ఈఓ వి.కోటేశ్వరమ్మగారు క్యూలైన్లలో భక్తులు ఇబ్బందిపడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఎప్పటికప్పుడు మంచినీటి సరఫరా, మజ్జిగ ప్యాకెట్ల సరఫరాను కూడా పర్యవేక్షించారు. ఎటువంటి ఇబ్బందిలేకుండా అమ్మవారిని దర్శించుకున్నామని, ఆలయం వద్ద అన్ని వసతులు చక్కగా ఉన్నాయని స్థానికులు ఆనందాన్ని వ్యక్తంచాశారు.

## హామీలు మరిచిన విట్

**రాజధాని వార్తలు, అమరావతి :** గ్రామాల దత్తత తీసుకోవాలనే పిలుపుతో (ప్రభుత్వం నుండి) విట్ యూనివర్సిటీ రాజధాని గ్రామాలను దత్తత తీసుకుంది. నౌలూరు, శాకమూరు, ఐనవోలు గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తామని విట్ యూనివర్సిటీ తెలిపింది. కాని ఇప్పటి వరకు గ్రామాలలోని సమస్యలను పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. ముఖ్యంగా మంచినీరు అందచేస్తామని, రోడ్లు వేస్తామని చెప్పి ఇప్పటివరకు చేసిన ఘన కార్యమేమీలేదని స్థానికులు వాపోతున్నారు. ఇటీవల ఐనవోలులో ఉచిత వైద్యశిబిరంను ఏర్పాటుచేసిరు. అట్టహాసంగా ఎమ్మెల్యే, గ్రామ సర్పంచిల సహాకారంతో మొదలుపెట్టి మధ్యాన్నం 12గంటలకు కాగానే మూసేశారు. అదేమంటే మందులు లేవన్నారు. నామ మాత్రంగానే పేరు సంపాదించటానికే ఉచిత వైద్యం పెట్టారని స్థానికులు తెలుపుతున్నారు.

**స్థానికుల వెతలు :** విట్ యూనివర్సిటీలో పని కల్పిస్థామంటూ స్థానికులను తీసుకున్నారు. రోజూ 12 గంటలు పనిచేయించుకుని కేవలం 6 వేలు మాత్రమే నెలకు ఇస్తున్నారని కార్మికులు తెలిపారు. విట్‌లో చాకిరి ఎక్కువ జీతం తక్కువని అదేమంటే ఇష్టమయితే పనిచేయండి లేకపోతే మానేయమని బెదిరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. తమకు పొలం ఉన్నప్పుడు రైతు కూలీలుగా గౌరవంతో బతికే వారమని ప్రభుత్వం భూములు తీసుకుని విట్ యూనివర్సిటీకి ఇవ్వటం వారు మాకేదో ఉద్యోగం ఇస్తామని చెప్పి కూలీలుగా తీసుకుని పనికి తగిన వేతనం ఇవ్వట్లేదని స్థానికులు తెలుపుతున్నారు. ఏదేమైనా విట్ యజమాన్యం త్వరలో కూలీలకు న్యాయం చేయాలని 12 గంటలకు సరిపడ జీత భత్యాలు ఇవ్వాలని కార్మికులు కోరుకుంటున్నారు. లేకపోతే కార్మిక మంత్రిత్వశాఖకు ఫిర్యాదు చేస్తామని ఉద్యోగులు హెచ్చరిస్తున్నారు.




## రాయపూడిలో ఇటలీ డాక్టర్ల వైద్య శిబిరం

**రాజధాని వార్తలు, రాయపూడి :** హ్యూమటేరియన్ హెల్ప్ ఫర్ పూర్ పీపుల్ నేతృత్వంలోని ఇటలీ డాక్టర్లు రాయపూడిలో వైద్య శిబిరం నిర్వహించారు. మేరీమాత డిస్పెనరీ డాక్టర్లు. సిస్టర్ జైన్, సోలీ ఆధ్వర్యంలో ఈ ఏడాది కూడా రాయపూడి లూర్ధుమాత దేవాలయంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. చిన్నపిల్లలకు దుస్తులు, టెడ్డీబేర్‌లు, ఆటబొమ్మలు, రంగురంగుల బెలూన్లు, నోట్‌పుస్తకాలు, స్కెచ్‌పెన్నులు బహూకరించి వారిని ఆకట్టుకున్నారు. ఏడాదికి ఒకసారి ఉండే సెలవులకు భారత దేశం వచ్చి, ఇక్కడి గ్రామీణుల్లో ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నారని డాక్టర్. సిస్టర్ జైన్ తెలిపారు. ఇటలీ డాక్టర్ జార్జ్ నేతృత్వంలో ఐదుగురు డాక్టర్లు ముగ్గురు ఫార్మసిస్టులు, ముగ్గురు అసెస్టెంట్లు గ్రామస్తులకు సేవలు అందించారని డాక్టర్ సిస్టర్ జైన్ తెలిపారు. తుళ్లూరు మండలంలోని వివిధ గ్రామాల్లో వారం రోజులపాటు వైద్యశిబిరాలు నిర్వహించారు.



**కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన..**

2 లో




# రాజధాని వార్తలు కలం


## అయ్యప్పా..పలకవేం ?

దేవుడు, మతం పేరుతో దళితులు, గిరిజనులు, మహిళలపై ఒక వర్గం జరిపే దురాగతాలు ఈ దేశంలో ఎన్నడు అంతమవుతాయో తెలియడం లేదు. బీజేపీ ప్రభుత్వానికి రాజ్యాంగం , అత్యున్నత న్యాయస్థానంపై ఏమాత్రం గౌరవం లేదు. తమకు తామే అత్యున్నతులుగా భావించుకొని మిగతా వారిపై విరుచుకు పడుతున్నాయి. అందుకు తాజా ఉదాహరణ కేరళలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రవేశం. స్వామిని దర్శించడానికి మహిళలను సైతం అనుమతించాలన్న సుప్రీంకోర్టు తీర్పును ధిక్కరిస్తూ, భక్తుల పేరుతో ఆలయంలో మహిళల ప్రవేశాన్ని అడ్డుకోవడమే. మూసపోసిన మూర్ఖత్వాన్ని ప్రతిబింభిస్తూ, తమవి కాని ప్రభుత్వాలను అస్తిరపరచాలనే ఉద్దేశ్యంతో బీజేపీ అధికారేతర రాష్ట్రాల్లో వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్, దాని మిత్ర సంఘాలు చేసే దుర్మార్గాలు అన్నీ ఇన్నీకావు. రాఫెల్ విషయంలో ప్రధాని మోడీని అనుక్షణం విమర్శించే రాహుల్ కేరళలో మాత్రం బీజేపీకి వంతపాడుతూ మహిళల ప్రవేశాన్ని అడ్డుకోవడం నెహ్రూ, ఇందిర, రాజీవ్‌గాంధీల లౌకికతత్వానికి మచ్చతెస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

భక్తుల ముసుగులో కేరళలోని అయ్యప్పస్వామి ఆలయ ప్రవేశాన్ని అడ్డుకోవడం కోసం మహిళలనే ఉపయోగిస్తున్నారు.వారంతా కాషాయాంబరదారులై, తీవ్ర ఆవేశాలను, అసహనాన్ని ప్రదర్శిస్తూ సుప్రీం తీర్పును అమలు పరచకుండా అడుగడుగునా అడ్డుకుంటున్నారు. అత్యున్నత కోర్టు ఏ వయస్సువారైనా ఆలయాన్ని సందర్శించ వచ్చని తీర్పు వెలువరించిన తర్వాత మొదటిసారి రాజమహేంద్రవరానికి చెందిన మాధవి ఆలయం దగ్గర 18 మెట్లు ఎక్కుతుండగా మహిళా భక్తుల పేరుతో ఉన్న హిందూ మతోన్మాదులు ఆమెను అడ్డుకున్నారు. దీంతో ఆమెతోపాటు ఆమె కుటుంబ సభ్యులు వెనుకకు తిరిగారు. రెండు రోజుల క్రితం మనరాష్ట్రానికి చెందిన జర్నలిస్టు కవిత, కేరళకు చెందిన సామాజిక కార్యకర్త రెహానా శబరిమల ఆలయానికి చేరుకునేందుకు శుక్రవారం ఉదయం కొండపై వరకూ వెళ్ళారు. కేవలం 500 మీటర్లు వెళ్ళి మెట్లు ఎక్కితే చాలు ఆలయంలోకి ప్రవేశిస్తారనగా అక్కడున్న పరివార్ మూకలు చిన్నారులను అడ్డుపెట్టి, ఆలయంలోకి ప్రవేశిస్తే ఆత్మాహుతికి పాల్పడతామంటూ బెదిరించారు. ఆలయ పూజారులు గుడిమూసి వెళ్తామని హెచ్చరించడంతో వారిరువురూ వెనక్కు తిరగాల్సి వచ్చింది. వందలమంది పోలీసులతో వారిద్దరూ అక్కడికి చేరుకున్నారు. ఆలయ ఆచారాలకు, సంప్రదాయాలకు విఘాతం కలిగే పరిస్థితి ఏర్పడితే ప్రధాన పూజారి (తాంత్రి)ని గుడిమూసే విధంగా రాజకుటుంబం (పాండాలం) ఆదేశించింది. భక్తులు నిన్ను దర్శించుకోవడానికి అనేక వ్యయప్రయాసలకోర్చి అక్కడకు చేరుకుంటుంటే .. మూర్ఖులంతా వారిని అడ్డుకుంటుంటే అయ్యప్పా.. పలకవేం ?... నీశరణాగతుల్ని రక్షించు..

ఒకవైపున హిందువుగా పుట్టినప్పుడు అలాగే జీవించాలి.. మరణించాలని చెబుతూ ఆలయ ప్రవేశాలను అడ్డుకుంటూ ఉద్దేశ పూర్వకంగా మనోభావాలను దెబ్బతీయడం ఆ మతాన్ని ఉద్దరించేలా చేస్తుందా ? జీర్ణం చేస్తుందో ఒక్కసారి ఆలోచించాలి. దేవుడి పేరుతో కుత్సితాలను ప్రేరిపించడం, లింగబేధాలతో విభజించడంపై మేధావులు, పౌరసమాజం అలోచించాలి.

ఇందుగలండందు లేదని సందేహం వలదు..ఎందెందు చూసినా అందందు కలడు.. విశ్వవ్యాప్తుడైన దేవదేవుడని గ్రహించి భక్తులు ఉత్తమమైన మార్గాన్ని ఎంచుకోవాలి. ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవాలి. అప్పుడే మనుషుల పట్ల అమానుషంగా ప్రవర్తించే వారికి సరైన బుద్ది చెప్పిన వారమవుతాం..




## రైల్వేను నిందించడం సరికాదు

**రైల్వే బోర్డు చైర్మన్ అశ్వని లోహాని**

**అమృత్‌సర్:** దసరా ఉత్సవాల గురించి రైల్వే శాఖకు ముందస్తుగా ఎటువంటి సమాచారం లేదని రైల్వే బోర్డు చైర్మన్ అశ్వనీలోహానీ తెలిపారు. రైల్వే ట్రాక్‌పై నిలబడి ప్రజలు వేడుకను చూశారని, రైల్వే ట్రాక్స్‌పై జనం చొరబడ్డారని ఆయన వివరించారు. ఈ ప్రమాదానికి రైల్వేశాఖను నిందించడం సరికాదు అని అన్నారు. ఆ ట్రాక్‌పై రెండు లెవల్ క్రాసింగ్‌లు ఉన్నాయని, ప్రమాద సమయంలో ఆ రెండూ మూసి ఉన్నాయని, అది ప్రధాన లైన్ కావడం వల్ల, రైళ్లకు వేగ నియంత్రణ ఏమీ ఉండదని అశ్వని లోహాని తెలిపారు.ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 61 మంది మృతిచెందారు.

## సిలాకానాంధ్ర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం



**రాజధాని వార్తలు,కూచిపూడి:** ప్రజల సహకారం వుంటే ఏదైనా సాధ్యం అనేందుకు సంజీవిని వైద్యాలయం నిర్మాణం ఉదాహరణ అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కూచిపూడిలో ఎన్.ఆర్.ఐ.ల సహకారంతో నిర్మించిన రవిప్రకాష్ సిలికానాంధ్ర సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆసుపత్రిలో ఎమర్జెన్సీవిభాగం, ఆపరేషన్ థియేటర్ మొంటిఅంతస్థు రెండవ అంతస్థులో వివిధ వైద్య విభాగాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. కార్యక్రమంలో జలవనరుల శాఖమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఉపసభాపతి మండలి బుద్దప్రసాద్, పార్లమెంట్ సభ్యులు కొనకల్ల నారాయణరావు, మాగంటి బాబు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్, స్థానిక శాసనభ్యురాలు ఉప్పులేటి కల్పన, ముడా చైర్మన్ బూరగడ్డ వేదవ్యాస్, ఆర్‌టిసి. చైర్మన్ వర్లరామయ్య, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, ఎమ్ఎల్‌సి బచ్చుల అర్జునుడు, జెడ్‌పి చైర్మన్ శ్రీమతి గద్దే అనురాధ, జిల్లా కలెక్టరు బి. లక్ష్మీకాంతం, ఎస్.పి సర్వశ్రేష్ట త్రిపాఠి,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





మంగళగిరి సీకే కన్వెన్షన్ హాలులో రామినేని ఫౌండేషన్ పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమానికి హాజరై మాట్లాడుతున్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, పక్కన సుప్రింకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు, సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ కేవీ చౌదరి

# నియోజకవర్గ విశ్లేషణ

**విజయవాడ సిటీ పార్లమెంటు పరిధిలో ఏడు శాసన సభ నియోజకవర్గాలు ఉన్నాయి. రాజధాని వార్తలు నియోజకవర్గాల వారీగా విశ్లేషణ జరిపి వాటి వివరాలు మీముందుంచుతున్నాము.**




గద్దే రామ్మోహనరావు



యలమంచిలి రవి

**విజయవాడ తూర్పు:** నియోజకవర్గంలో గద్దే రామ్మోహనరావుకు కొంతమేరా సానుకూల వాతావరణం ఉంది. కీలకమైన కృష్ణలంకలో గద్దే మంచి పట్టుసాదించగలిగారు. కృష్ణలంక ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న నేపధ్యంలో ఓటర్లు గద్దే పట్ల కొంత సానుకూలత వ్యక్తం చేస్తున్నారు. తమతో చాలా గౌరవంగా వ్యవహారిస్తున్నారని, గతంలో ఇటువంటి అనుభవం తమకు ఎదురుకాలేదని వారు అభిప్రాయపడుతున్నారు. గద్దేకి ప్రత్యర్థిగా వంగవీటి రాధా నిలబడినా కృష్ణలంకలో కొద్దిమేరా అయిన గద్దేకి ఆదిక్యం వచ్చే అవకాశం ఉంది. అయితే ఇక్కడి నుంచి గద్దేకి ప్రత్యర్థిగా యలమంచిలి రవి నిలబడుతున్నారు. రవికి కూడా కృష్ణలంకలో మంచి పట్టున్నప్పటికి గద్దేకే కొద్దిమేరా మేజార్టీ వచ్చే అవకాశం ఉంది. ఇక నియోజకవర్గంలోని మిగతా ప్రాంతాలలో గద్దేకి దీటైన పోటీ యలమంచిలి ఇవ్వగలడు. ఇరువురి బలాబలాలు, ఓటర్ల మనోగతాన్ని పరిశీలిస్తే 3 నుంచి 5 వేల మేజార్టీతో గద్దే గెలుపొందే అవకాశం ఉంది. (నోట్: 3నుంచి 5 వేల మేజార్టీ చాలా తక్కువ కాబట్టి ఇక్కడి నుంచి గద్దే అతి కష్టంమీద గెలుస్తాడని భావించవచ్చు)



బోండా ఉమామహేశ్వరరావు

**విజయవాడ సెంట్రల్:** నియోజకవర్గంలో బోండా ఉమాపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ముఖ్యంగా బ్రాహ్మణ సామాజికవర్గం ఉమా పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తపరుస్తున్నారు. భూ వివాదాలలోతో వివాదాస్పద వ్యక్తిగా పేరుపొందారు. అయితే నియోజకవర్గంలో బలమైన అనుచర వర్గం ఉన్న ఉమాకు కొద్దిమేరా ఎన్నికలను ప్రభావం చేసే సామర్థ్యం ఉంది. శాసనసభ్యుడుగా ఎన్నికయినప్పటినుండి ఉమా వ్యవహారశైలి కారణంగా ఓటర్లు తీవ్ర అసంతతితో ఉన్నారు. ప్రస్తుతం ఓటర్ల మనోగతాన్నిగాని పరిశీలిస్తే 5 నుండి 10 వేల ఓట్ల తేడాతో ఉమా ఓటమి చెందే అవకాశం ఉంది. (నోట్: బోండాను ఓడించి తీరుతానని గతంలో కోగంటి సత్యం ప్రకటించారు. ఈ నేపధ్యంలో ఉమా మరింత ఎక్కువ ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆమేరకు వైసిపి అభ్యర్థి పెరిగే అవకాశం ఉంది)



జలీల్ ఖాన్



వెల్లంపల్లి

**విజయవాడ పశ్చిమ :** ఈసారి జలీల్ ఖాన్ కు ఓటమి తప్పని పరిస్థితులు నియోజకవర్గంలో నెలకొన్నాయి. వైసిపి నుంచి వెల్లంపల్లి బరిలో నిలబడే అవకాశం ఉంది. గతంలో కోగంటి సత్యం కారణంగా ఓటమి పాలైన వెల్లంపల్లి ఈసారి కూడా ఓడిపోయే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇక్కడ నుంచి వైసిపి అభ్యర్థిగా వెల్లంపల్లి నే ఖాయం చేస్తారా లేక మరెవరినా అన్న సందిగ్దం నెలకొంది. వెల్లంపల్లిని వైసిపి బరిలో నిలిపితే స్థానిక ముస్లింలు అతన్ని వ్యతిరేకిస్తున్నారు. గతంలో ఆయన ఆర్ఎస్ఎస్ భావజాలం ఉండటమే ప్రధాన కారణం.దీంతో ఆయన ఓడిపోయే అవకాశాలు మెండుగా ఉన్నాయి.



దేవినేని ఉమా



వసంత కృష్ణ ప్రసాద్

**మైలవరం :** మంత్రి దేవినేని ఉమాకు నియోజకవర్గంలో పూర్తి ప్రతికూల పరిస్థితులు నెలకొన్నాయి. ఉమాకు ప్రత్యర్థిగా బరిలో నిలుస్తున్న వసంత కృష్ణ ప్రసాద్ సుడిగాలి పర్యటనలతో ఓటర్లను ఆకట్టుకుంటున్నాడు. ఉమా ఓటమే లక్ష్యంగా వసంత కృష్ణ ప్రసాద్ పట్ల ఓటర్లలో సానుకూల వాతావరణం కనబడుతుంది. నియోజకవర్గంలోని మేజార్టీ ముస్లింలు వసంత కు మద్దతు తెలుపుతున్నారు. ప్రదానమైన అంశం ఎంటంటే ఇప్పటివరకు దేవినేని ఉమా ఎన్నికలలో విజయం సాదించారంటే అందులో స్వర్గీయ దేవినేని రమణ అనుచరులు కీలకపాత్ర పోషించారు. గతంలో మద్దతుగా నిలిచిన రమణ అనుచరులలో అత్యదికులు ఉమాపట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తపరస్తున్నారు. ఈసారి వారినుంచి సంపూర్ణ మద్దతు అందే పరిస్థితి కనిపించుటలేదు. ఏవిదంగా చూసిన నియోజకవర్గంలో ఉమాపట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. (ఓటర్ల మనోగతాన్ని పరిశీలిస్తే 25 నుంచి 30 వేల మేజార్టీతో వసంత గెలుపొందే అవకాశాలు ఉన్నాయి)



తంగిరాల సౌమ్య

**నందిగామ:** తంగిరాల సౌమ్య పనితీరుపట్లు ఓటర్లు అసంతృప్తితో ఉన్నారు. రాజకీయ అనుభవం లేకపోవడం సౌమ్యకు మైనస్ పాయింట్. తంగిరాల సౌమ్య గురించి చర్చించాల్సిన అవసరం లేదు. ఈమే ఓటమి తద్యం. అయితే ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారు అనేది వైసిపి అభ్యర్థి ఎంత వ్యూహాత్మకంగా వ్యవహరిస్తారు అనేదానిపై ఆదారపడి ఉంటుంది.



శ్రీరాం తాతయ్య



సామినేని

**జగ్గయ్యపేట:** గత ఎన్నికలలో అతి తక్కువ మేజార్టీతో బయటపడిన టిడిపి నేత శ్రీరాం తాతయ్యకు ఈసారి ఓటమి తప్పదు. గత ఎన్నికలలో వైసిపి అభ్యర్థి సామినేని వ్యూహాత్మ తప్పిదాల కారణంగా చావుతప్పి కన్నులొట్టబోయి కొద్ది మేజార్టీతో శ్రీరాం తాతయ్య గెలుపొందగలిగారు. అయితే ప్రస్తుతం నియోజకవర్గ ప్రజలలో వైసిపి పట్ల సానుకూల వాతావరణం కనబడుతుంది. ప్రస్తుతానికి 5 వేల పైబడి ఓట్లతో శ్రీరాం తాతయ్య వెనుకబడి ఉన్నారు.



కె. రక్షణనిది

**తిరువూరు:** ప్రస్తుతానికి తిరువూరులో టిడిపి అభ్యర్థి ఎవరో స్పష్టతలేదు. వైసిపి శాసనసభ్యుడు రక్షణనిది తిరిగి పోటీచేయవచ్చు. ఈసారికూడా రక్షణనిది విజయానికి ఎటువంటి ఢోకా ఉండదు. టిడిపి అభ్యర్థిని ప్రకటిస్తే వైసిపికి ఎంత మేజార్టీ వస్తుందో అంచానా వేయవచ్చు.



పెదకూరపాడు నియోజకవర్గంలో జనసేన పార్టీ కోసం ప్రచారం చేస్తున్న ఆ పార్టీ సమన్వయకర్త గాదె. నాగేశ్వరరావు



విజయవాడ పీవీపీ మాల్ నందు కేర్ అండ్ షేర్ సంస్థ ఆధ్వర్యంలో అనాథ పిల్లల విరాళాల సేకరణ కోసం నృత్యం చేస్తున్న కేర్ అండ్ షేర్ సంస్థ విద్యార్థులు

## స్మార్ట్‌ఫోన్లకు స్వీయరక్షణ పనితీరు అద్భుతం

- ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ నాగుల్‌మీరా
- అందుబాటులోకి ఆక్వా ఫ్రీ నానో టెక్నాలజీ పరికరాలు



మాట్లాడుతున్న నాగుల్‌మీరా, పక్కన గణేష్ , రోహిని

**రాజధాని వార్తలు, విజయవాడ :** సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చాక ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో అంతే విధంగా నష్టాలు కూడా ఉన్నాయని ముఖ్యంగా ఈ ప్రభావం స్మార్ట్ ఫోన్లుతో పాటు సాధారణ ఫోన్లపైన కూడా ఎక్కువగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ కె.నాగుల్‌మీరా అన్నారు. మొగల్రాజపురంలో మంగళవారం ఓ హోటల్‌లో ఆక్వా ఫ్రీ నానో టెక్నాలజీ ఆధ్వర్యంలో ఫోన్ల స్వీయరక్షణ అత్యాధునిక పరికరాలను మంగళవారం ఉదయం నాగుల్‌మీరా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసుకున్న స్మార్ట్‌ఫోన్లు, దుమ్మూధూళీతో పాటు తేమ చేరడం ఇతరత్రా కారణాలతో త్వరితగతిన పాడవుతున్న తరుణంలో స్మార్ట్ ఫోన్లకు పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తూ జర్మన్ టెక్నాలజీతో రూపొందించిన ఆక్వా ఫ్రీ పరికరాలు వినియోగం ద్వారా ఫోన్లలో చేరిన దుమ్మూధూళిని తొలగించడం, ఫోన్ లోపలకు చేరిన తేమను అరికట్టడం వంటివి చాలా తక్కువ సమయంలో శుభ్రపరచడంతో పాటు కేవలం అతి తక్కువ ఖర్చుతో నగరవాసులకు అందుబాటులోకి రావడం శుభపరిణామమని తెలిపారు. ఏపీలో తొలిసారిగా నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో ఇటువంటి ఆక్వా ఫ్రీ నానో టెక్నాలజీ పరికరాలు ఏర్పాటు చేయడం ద్వారా పలువురికి ఉపాధి కూడా లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాంకేతికతను వినియోగించడం ద్వారా అనేక కార్యక్రమాలను నిర్వహించడం, ప్రత్యేకంగా రియల్ టైం గవర్నెన్స్ ద్వారా రాష్ట్రాభివృద్ధిని పర్యవేక్షిస్తూ టెక్నాలజీతో ముందుకు సాగుతున్నారని ఈ క్రమంలో టెక్నాలజీని వినియోగిస్తూ స్మార్ట్ ఫోన్లకు స్వీయరక్షణ కల్పించే అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి రావడం ముదావహమన్నారు. ఆక్వా ఫ్రీ నానో టెక్నాలజీ సంస్థ ప్రాజెక్టు చైర్మన్ విజయరత్నం గణేష్ వరణ్, ప్రాజెక్టు డైరెక్టర్ గుమ్మళ్ల రోహిణిలు మాట్లాడుతూ ఈ నూతన టెక్నాలజీ ద్వారా స్మార్ట్ ఫోన్లకు పూర్తిస్థాయిలో రక్షణ కలుగుతుందన్నారు. ఈ టెక్నాలజీ వినియోగం ద్వారా నీరు లోపలకు చేరినా స్మార్ట్ ఫోన్‌కు ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తవని చెప్పారు. దీనిపై సెల్‌ఫోన్ల వ్యాపారులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడంతో పాటు స్మార్ట్ ఫోన్ల వినియోగదారులకు నూతన టెక్నాలజీ పనితీరుపై డెమో ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా పలువురు వినియోగదారుల స్మార్ట్‌ఫోన్లను నూతన టెక్నాజీతో శుభ్రపరిచి పరికరాల పనితీరును ప్రదర్శించారు.

## ఎన్నికల ముందు 'మహాలక్ష్మి'

**(మొదటిపేజీ తరువాయి)**


(మొదటిపేజీ తరువాయి)

తరపున ఆడపిల్లలకు రూ.30 వేలు డిపాజిట్ చేస్తే వివాహ సమయానికి రూ.2 లక్షలు మెచ్యూరిటీ లబ్దిదారులుకు అందేలా చేయాలని ఆర్థిక శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఉన్నట్లు తెలుస్తోంది. కాగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాధికార మిత్రలు పథకం అమలులో ప్రధాన పాత్ర పోషించే అవకాశం ఉంది.

**పథకంపై ప్రణాళికలు..**

మా ఇంటి మహాలక్ష్మిలో ఆడపిల్ల పుట్టిన నాటి నుంచి 21 ఏళ్లు వచ్చే వరకు అనే నిబంధనతో రూ.30 వేలు బ్యాంకులో డిపాజిట్ చేస్తే 21 ఏళ్లనాటికి లబ్దిదారునికి రూ.1,94,464 అందుతుందని అంచనా. మరో ప్రతిపాదనలో బిడ్డ పుట్టినప్పటి నుంచి రూ.2 వేలు అందచేసి, అంగన్ వాడిలో నమోదు అనంతరం మరో రూ.2 వేలు విద్యా దశలో కొంత సొమ్ము ఇలా మొత్తంగా రూ.12 వేలు అందచేయాలని నిర్ణయించారు. అయితే ఇంటర్మీడియట్ వరకు చదివి ఆ ఆ తర్వాత వివాహం చేసుకుంటే రూ.లక్ష , డిగ్రీ పూర్తి చేసి వివాహం చేసుకుంటే రూ. 1.5 లక్షలు ఒకేసారి అందించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఆడబిడ్డ పుట్టిన నాటి నుంచి ప్రతి ఏటా రూ .2 వేలు చొప్పున 21 సంవత్సరాల వయసు వచ్చే వరకు మొత్తంగా రూ. 44 వేలు లబ్దిదారుని ఖాతాలో జమ చేసి, ఆ తర్వాత ఇంటర్ పూర్తి చేసుకుంటే రూ. యాభై వేలు, డిగ్రీకి రూ.లక్ష లబ్దిదారునికి అందచేసేలా ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలుస్తుంది. ఇలా పలు ప్రతిపాదనలతో ఆడపిల్లలకు చేయూత ఇచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆర్థిక శాఖ ఇప్పటికే నిధులు వినియోగంపై ఆచితూచి అడుగులేస్తుండటంతో ఈ పథకం ఎంతవరకు అమల్లోకి వస్తుందనేది చర్చనీయాంశంగా మారింది. లోటు బడ్జెట్‌లో భారీగా నిధులు వెచ్చించాల్సిన పథకం కావటంతో ఆర్థిక శాఖతో మహిళా శిశు సంక్షేమ శాఖ సమన్వయం చేసుకోక తప్పదు. ప్రతి ఏడాది రూ.30 వేలు చొప్పున మూడు లక్షల మంది లబ్దిదారులు ప్రీమియంగా చెల్లించినా ప్రభుత్వానికి ఏటా రూ. 900 కోట్లు బడ్జెట్ అవసరమవుతుందని అధికారులు అంచనా వేశారు. ఏదిఏమైనా అడ్డంకులన్ని అధిగమించి మా ఇంటి మాహాలక్ష్మి అమలు చేయాలని ఆడపిల్లల తల్లిదండ్రుల కోరుతున్నారు.

## కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన...



**విశాఖపట్నం :** ఉత్తరాంధ్రలో తిత్లీ తుఫాను సృష్టించిన బీభత్సం మరవకముందే మరో తుఫాను పొంచి ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఈ నెల 22 తర్వాత కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురుస్తాయని వాతవరణ శాఖ తెలిపింది. అండమాన్ సముద్రం, పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం 22,23 తేదీల నాటికి అల్పపీడనంగా బలపడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అనంతరం అది వాయుగుండంగా మారుతుందని, తద్వారా కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వారు వెల్లడించారు. బంగాళాఖాతంలో రాష్ట్రం మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం బలహీనపడుతోంది. అయితే సముద్ర మట్టానికి 3.1 నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తులో మరో ఉపరితల ఆవర్తనం ఉందని తెలిపారు. శనివారం, ఆదివారంతో దేశం నుంచి నైరుతి రుతుపవనాలు వెళ్లిపోతాయని... ఆ తర్వాత ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఏది ఏమైనప్పటికీ ఈ వార్త కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికే తిత్లీ తుఫానుతో సర్వం కోల్పోయామని మళ్లీ భారీ వర్షాలు కురుస్తాయనే వార్త వినిపిస్తుండటంతో ఆందోళనగా ఉందని అక్కడి ప్రజలు చెబుతున్నారు.వాతావరణశాఖ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.

## 25, 26 తేదీల్లో డీఎస్సీ ప్రకటన?

**రాజధాని వార్తలు, అమరావతి:** రాష్ట్రంలోని నిరుద్యోగులు ఎప్పుడా ఎప్పుడా అని ఎదురు చూస్తున్న ఉపాధ్యాయ నియామక పరీక్ష(డీఎస్సీ) ప్రకటనకు రంగం సిద్ధమైంది. ఎలాంటి అవాంతరాలు రాకపోతే ఈ నెల 25, 26వ తేదీల్లో డీఎస్సీ ప్రకటన విడుదల చేసేలా అధికారులు ప్రణాళిక రూపొందించారు. డీఎస్సీ నోటిఫికేషన్ కోసం దస్త్రాన్ని సోమ, మంగళవారాల్లో ప్రభుత్వానికి పంపాలని అధికారులు భావిస్తున్నారు. ఈ పరీక్ష ఆన్‌లైన్‌లోనే నిర్వహించనున్నారు. ఇందులో కొన్ని ఇబ్బందులున్నా ఆన్‌లైనే మేలని పాఠశాల విద్యాశాఖ పేర్కొంటోంది.

## ఉసురు తీసిన జీఎస్టీ

**రూ.50లక్షల జరిమానా చెల్లించలేక ఒకరి ఆత్మహత్య**

**రాజధాని వార్తలు, విజయవాడ :** జీఎస్టీ ఓ నిండు జీవితాన్ని బలితీసుకుంది. ఐటీ అధికారులు విధించిన అపరాధ రుసుము ఆ కుటుంబాన్ని విషాదంలో ముంచింది. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం కానూరులోని సనత్‌నగర్‌కు చెందిన మహ్మద్ సాదిక్(48) 25 ఏళ్లుగా విజయవాడలోని జవహర్ ఆటోనగర్‌లో లారీలకు బాడీ బిల్డింగ్, క్యాబిన్లు తయారు చేసే వర్క్‌షాపును నిర్వహిస్తున్నారు. జీఎస్టీ అమల్లోకి రాక ముందు వరకు ఈ వృత్తి చేతివృత్తుల్లో ఒకటి. ఇప్పుడు ఇక్కడ తయారయ్యే ప్రతి వస్తువుపై జీఎస్టీ విధిస్తున్నారు. సాదిక్ కొద్దినెలలుగా ఐటీరిటర్న్స్ దాఖలు చేయకపోవడంతో ఆ శాఖాధికారులు వచ్చి నోటీసులిచ్చారు. దాంతో ఆయన ఓ చార్టెడ్ అకౌంటెంట్‌ను ఆశ్రయించారు. జీఎస్టీ నుంచి మినహాయింపు పొందేలా రిటర్న్స్ రూపొందించారు. బాడీబిల్డింగ్ యూనిట్‌లో పనిచేస్తున్న ఐదారుగురు కార్మికులకు ఇందులో భాగస్వామ్యం ఉన్నట్లు చూపించారు. ఐటీ అధికారులు ఈ ఐదుగురినీ విచారించగా వారు కార్మికులేనని తేలింది. దీంతో ఐటీ అధికారులు రూ.50 లక్షల జరిమానా విధించారు. ఐటీ అధికారులను వేడుకోగా.. రూ.15లక్షలిస్తే కేసుల్లే కుండా చేస్తామన్నారని సాదిక్ సహచరులకు చెప్పాడు. ఈ నేపథ్యంలో ఐటీ అధికారుల నుంచి ఫోన్లు ఎక్కువవడంతో ఒత్తిడికి లోనయ్యారు. తెల్లవారుజామున ఇంటినుంచి బయటకొచ్చిన సాదిక్ ప్రూబిడ్డ వద్దకు వచ్చి బందరు కాల్వలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. రాత్రి తోట్లవల్లూరు కాల్వలో సాధిక్ మృతదేహం తేలింది.

## పవన్ కల్యాణ్ కాన్వాయ్‌లోని యువకుడికి గాయాలు

**సంతబొమ్మాళి/శ్రీకాకుళం :** మండలంలోని బోరుభద్రలో శుక్రవారం రాత్రిజనసేన అధినేత పవన్ కల్యాణ్ కాన్వాయ్‌లోని ఓ కారు ఢీకొని యువకుడు తేజకు గాయాలయ్యాయి. తేజ కాలుపైనుంచి కారు ఆగకుండా వెళ్లిపోయింది. దీంతో గ్రామస్థులు కాన్వాయ్‌ని అడ్డగించి తేజను చికిత్సకోసం బోరుభద్ర పాథమిక ఆసుపత్రిలో తరలించారు. కాన్వాయ్ నిలిచిపోవడంతో బందోబస్తులో ఉన్న సీఐ నవీన్‌కుమార్, జనసేన నాయకులు ఆసుపత్రికి వచ్చి తేజను మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం తీసుకువెళ్తామని తల్లిదండ్రులతో మాట్లాడారు. వెంటనే వారికి ఒప్పించి జనసేన నాయకులు తమ వాహనంలో శ్రీకాకుళం తరలించారు.

# నోబెల్ మహిళా శాస్త్రవేత్తలు




ఇంటిపనులు, పిల్లలను పెంచడంతోపాటు శాస్త్ర సాంకేతిక రంగాల్లోనూ మహిళలు ముందున్నారు. అయితే వారికి అంతగా గుర్తింపు, గౌరవం దక్కడం లేదు. లింగబేధం లేదనుకుంటున్న లండన్ రాయల్ సొసైటీలో 19వ శతాబ్దం చివరి వరకు మహిళలకు సభ్యత్వం లేకపోవడం విచారకరం. భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన మూడో మహిళగా డోనా స్ట్రిక్‌ల్యాండ్ ఈ ఏడాది చరిత్ర సృష్టించారు. ఆమెకన్నా ముందు 1903లో మేరీ క్యూరీ, 1963లో గోపర్ట్ మేయర్‌లను ఫిజిక్స్ నోబెల్ వరించింది. ఫిజిక్స్‌లో అసామాన్య కృషి చేసిన నలుగురు మహిళల గురించి ఈ వారం తెలుసుకుందాం.

## హెర్తా అయర్టన్, బ్రిటిష్ భౌతికశాస్త్రవేత్త, గణాంకశాస్త్రవేత్త



అయర్టన్ హ్యాంప్‌షైర్‌లోని పోర్ట్‌సీ (1854–1923)లో జన్మించారు. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలోని గ్రిటన్ కాలేజీలో గణితశాస్త్రం చదివిన ఈమె రాయల్ సొసైటీ ఫెలోగా నామినేట్ అయిన మొదటి మహిళ. వాస్తవానికి మహిళలను రాయల్ సొసైటీకి ఎన్నుకోరు.

**సాధించిన విజయాలు :** ఫిన్స్‌బరీ టెక్నికల్ కాలేజీలో ఫిజిక్స్ క్లాసులకు హాజరై పాఠాలు చెప్పిన ప్రొఫెసర్ విలియం అయర్టన్‌ను ఆమె వివాహమాడారు. భౌతికశాస్త్రం, విద్యుత్‌ల మీద ఆయన ప్రయోగాలకు సాయం చేశారు. ఎలక్ట్రిక్ ఆర్క్ (విద్యుత్ చాపం) – గ్యాస్ విద్యుత్ విచ్ఛేదనం – అంశంలో స్వయంగా నిష్ణాతురాలయ్యారు. సొంత పరిశోధనల ద్వారా పలు పత్రాలు ప్రచురించారు. 1899లో ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్‌లో మొదటి మహిళా సభ్యురాలిగా ఎన్నికయ్యారు. 1902లో రాయల్ సొసైటీ ఆఫ్ లండన్ ఫెలోగా నామినేట్ అయిన మొదటి మహిళగా అరుదైన ఘనత సొంతం చేసుకున్నారు. అయితే, ఆమె మహిళ అయినందున రాయల్ సొసైటీలో ఎన్నిక కాలేదు.

## వెరా రూబిన్, అమెరికన్ ఖగోళశాస్త్రవేత్త



పెన్సిల్వేనియాలోని ఫిలడెల్ఫియాలో (1928–2016) జన్మించిన రూబెన్ కార్నెల్ యూనివర్సిటీలోని వాసర్ కాలేజీలో చదువుకున్నారు. అమెరికన్ ఖగోళశాస్త్రవేత్తల్లో ఆద్యులు, మహిళా శాస్త్రవేత్తల్లో అగ్రగామిగా ఘనత సాధించారు.

**సాధించిన విజయాలు:** విశ్వంలో డార్క్ మేటర్ (నిగూఢ పదార్థం) – అదృశ్య పదార్థం ఒకటుందన్న అంశాన్ని ఆమె పరిశోధన నిర్ధారించింది. నక్షత్రమండలాల అంచుల్లోని నక్షత్రాలు ఊహించిన దానికన్నా వేగంగా కదులుతున్నాయనేందుకు ఆధారాలు అందించటానికి ఆమె సాయపడ్డారు. ఆమె గుర్తించిన అంశాలను గురుత్వాకర్షణ నియమంతో సరిచూసుకోవటానికి.. మనం చూడలేని పదార్థం ఒకటి ఉందని శాస్త్రవేత్తలు ప్రతిపాదించారు. ఆ పదార్థాన్ని డార్క్ మేటర్‌గా వారు పేర్కొంటారు. ఆమె పరిశోధనలతో అనేక గౌరవాలు లభించాయి. అమెరికా నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌కి ఎంపికైన రెండో మహిళా ఖగోళశాస్త్రవేత్తగా నిలిచారు.

## ఫాబియోలా గియోనాటి, ఇటలీ కణభౌతిక శాస్త్రవేత్త



1960లో రోమ్‌లో పుట్టిన ఈమె మిలన్ వర్సిటీలో ప్రయోగాత్మక కణభౌతిక శాస్త్రం అభ్యసించారు.

సాధించిన విజయాలు: యూరోపియన్ ఫిజిక్స్ ఆర్గనైజేషన్ సెర్న్‌కు సారథ్యం వహించిన 16వ వ్యక్తి ఆమె. విశ్వం గురించి అవగాహనను పెంపొందించుకోవటానికి ప్రపంచంలోనే అతిపెద్ద కణభౌతికశాస్త్ర పరిశోధనశాల పరిశోధనలు నిర్వహించారు. 1994లో సెర్న్‌లో చేరిన గియోనాటి ప్రకృతిలో నిర్మాణ చట్రాలకు పదార్థాన్ని అందించే ఉప–పరమాణువు అయిన 'హిగ్స్'ను గుర్తించిన అట్లాస్ ప్రయోగం మీద ఆమె పనిచేశారు. ప్రస్తుతం ఆమె 100 దేశాలకు చెందిన 10,000 మందికి పైగా శాస్త్రవేత్తలు గల ఈ సంస్థకు నేతృత్వం వహిస్తున్నారు.

## జోసలిన్ బెల్ బర్నెల్, బ్రిటిష్ ఖగోళ భౌతికశాస్త్రవేత్త



జన్మస్థలం: ఉత్తర ఐర్లండ్‌లోని లుర్గాన్‌లో 1943లో జన్మించిన బర్నెల్ యార్క్, గ్లాస్గో, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీల్లో చదువుకున్నారు

పల్సర్స్ – అణుధార్మిక కిరణాన్ని విడుదల చేసే ఒకరకం న్యూట్రాన్ స్టార్‌ను ఆమె కనిపెట్టారు

**సాధించిన విజయాలు:** కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలోని కావెండిష్ లాబొరేటరీలో పరిశోధన విద్యార్థిగా ఉండగా ఆమె సాయంతో నిర్మించిన ఒక కొత్త రేడియో టెలిస్కోప్‌లో లీలగా కనిపిస్తున్న అసాధారణ సంకేతాన్ని గుర్తించారు. అవి పునరావృతమవుతున్న రేడియో తరంగాల స్పందనలు. తన పర్యవేక్షకుడు ఆంటోని హెవిష్‌తో కలిసి ఆమె నిర్వహించిన పరిశోధనలను.. 20వ శతాబ్దంలో అతిగొప్ప అంతరిక్ష ఆవిష్కరణల్లో ఒకటిగా పరిగణిస్తారు. "పల్సర్స్‌ను కనిపెట్టటంలో నిర్ణయాత్మక పాత్ర"కు హెవిష్‌కు 1974లో ఫిజిక్స్‌లో నోబెల్ బహుమతి లభించింది. కానీ నోబెల్ పురస్కార పత్రంలో ఆమె పేరును చేర్చకుండా నోబెల్ సొసైటీ నిర్లక్ష్యం చేయడం విచారకరం.

## కాలమ్

ఒక్కసారి కోర్టుకెళ్లి
పిల్లోణ్ణి దయ్యం చంపిందని చెప్పండి, కోర్ట్ నమ్ముతుందా..?
స్కూల్లో అబ్బాయి ఫీజు, దేవుడు కడతాడని చెప్పండి
ఏమంటారో చూడండి..!
డాక్టర్ కి చెప్పండి, 'వీడికి పట్టింది పిచ్చికాదు, దయ్యమని
ఎలా చూస్తాడో చూడండి
ఓ 10.రూ కిరాణా దుకాణంలో అప్పుచేసి
స్వర్గంలో లేదా నరకం లో చెల్లిస్తానని చెప్పండి
ఏ వ్యవస్థా కూడా దేవున్ని నమ్మదు
అలా నమ్మిన వ్యవస్థలు మనుగడ సాధించలెవు
వ్యవస్థలన్నీ బినాస్తికవ్యవస్థలే

---

పెళ్లికాక ముందు లవర్ పక్కన కూర్చొని చెరువులో రాళ్లేస్తూ మాట్లాడేవాడు పెళ్లి చేసుకున్నాక బియ్యంలో రాళ్లు ఏరుతూ వాడిలో వాడే మాట్లాడుకుంటున్నాడు
వాడికి రాళ్లకి ఏంటో ఆ అవినాభావ సంబంధం మళ్లీ వాడి దగ్గరికే తిరిగొచ్చేసాయ్.

**భక్తుడు :** దేవుడా అమ్మాయిలు అందరూ అందంగా, వినయంగా వుంటారు మరి భార్యలు అలా ఎందుకుండరు..?
**దేవుడు :** పిచ్చివాడా... అమ్మాయిలందరిని నేను సృష్టించాను, వాళ్లని భార్యలుగా మీరు చేసుకున్నారు....
**అది మీ ఖర్మ...**


## అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ



**రాజధాని వార్తలు, రాయపూడి:** తుళ్లూరు మండలం రాయపూడిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాకార్యదర్శి కాబోతు ఈశ్వరరావు గ్రామంలో పర్యటించారు. ఆయన వ్యవసాయ కార్మికులను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ రాయపూడి గ్రామంలో డ్రైనేజీవ్యవస్థ అస్తవ్యస్తంగా ఎక్కడి మురికినీరు అక్కడే వుండి దోమలు విలయతాండవం చేస్తున్నాయన్నారు. మురుగునీరుపారుదలకు ఎటువంటి చర్య తీసుకొనలేదని తెలిపారు. దోమలకు ఈ అధికారులు ఎటువంటి మందు కొట్టినా దాఖలాలు లేవని గ్రామంలో మౌలిక సదుపాయాలను కల్పించాలని రాజధానిలో వ్యవసాయ కార్మికునికి భూమిలేని నిరుపేదలకిచ్చే 2500/ రూ. పెన్షన్‌ను 9000/ రూ. పెంచాలని వ్యవసాయకార్యికులకు ఉపాధికల్పించాలని లంక భూములకు మెరుగైన ప్యాకేజీని ప్రకటించాలని కోరారు. వ్యవసాయకార్మికులు సమస్యలపై భవిష్యత్ పోరాటకార్యక్రమాలను కార్యరూప నిర్ణయాలను తీసుకొని పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సి పి ఐ గ్రామ కార్యదర్శి కంభంపాటి. దేవునిదయ, కంభంపాటి.స్వామి, తురకా. రత్నరాజు, నండూరి. సాంబశివరావు, కంభంపాటి. దిబ్బయ్య, పోలురాజు. ఏసోబు, మాదుగుల సామ్రాజ్యం, చింతరాల రోజన తదితరులు పాల్గొన్నారు.

# అమితాబ్ దాతృత్వం

### 850 మంది రైతులకు రుణమాఫీ..



**బా**లీవుడ్ దిగ్గజం అమితాబ్ బచ్చన్ ఉత్తర ప్రదేశ్‌లో రుణాల బారిన పడిన 850 మంది రైతులను ఆదుకొనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, రీల్ లైఫ్‌లోనే కాదు.. రియల్ లైఫ్‌లో కూడా హీరోగా ప్రశంసలు అందుకుంటున్నారు... 'యూపీలోని 850 మంది రైతులను గుర్తించి, సుమారు రూ.5.5 కోట్ల రూపాయలను వారి తరఫున చెల్లించే బాధ్యతను తీసుకొన్నాం. బ్యాంకు అధికారుల సహాయంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాం' అని అమితాబ్ తన బ్లాగులో వెల్లడించారు. ఇటీవల మహారాష్ట్రలో అప్పుల బారిన పడి మరణించిన రైతు కుటుంబాలను ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా గుర్తించి వారికి బిగ్‌బీ సహాయం అందించిన విషయం తెలిసివదే. బిగ్ బీ సహాయం ద్వారా దాదాపు 44 రైతు కుటుంబాలకు లబ్ది చేకూరింది. పీకల్లోతు కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకుని, వారిని ఆత్మహత్యలు చేసుకోకుండా కాపాడటమే జీవితంలో సంతృప్తిని ఇచ్చిందన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లోని రైతులను ఆదుకొంటాం. ఎలాగైనా రైతులకు ఊరట కలిగించే కార్యక్రమలు చేపడుతాను అని బిగ్ బీ చెప్పాడు. కౌన్ బనేగా కరోడ్ పతిలో పాల్గొన్న అజిత్ సింగ్, సర్బానీ దాస్ రాయ్‌తో కలిసి కొన్ని స్వచ్ఛంద కార్యక్రమాలను చేపట్టనున్నట్టు బిగ్ బీ తెలిపారు.



మంగళగిరి నియోజకవర్గం పరిధిలో తాడేపల్లి గ్రామంలో బీజేపీ పార్టీ నూతన భవన నిర్మాణం కోసం స్థల పరిశీలిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ


# రాజధాని క్లాసిఫైడ్స్

### నివాస ప్లాట్లు

**రాయపూడి**
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

వెంకటపాలెం
సాయిలాస్య రియల్‌ఎస్టేట్ & ఫైనాన్స్ కన్సల్టెన్సీ, గాదె నాగేశ్వరరావు
ఫోన్ : 95151 53939

### షాప్స్

**తుళ్ళూరు**
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

### విద్యా సంస్థలు

ఐనవోలు
విఐటీ–ఏపీ యూనివర్శిసిటీ
ఫోన్ :0863 2370444

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్ యూనివర్శిసిటీ
ఫోన్ :0863 2343000

### ఇతరములు

ఓంశ్రీ సాయిరాం రిజిస్ట్రేషన్ కన్సల్‌టెన్సీ & సర్వీసెస్ అన్ని రకముల దస్తావేజులు, అగ్రిమెంట్లు వ్రాయబడును. స్టాంపులు అమ్మ బడును. అన్ని రకముల మోటారు వాహనములకు ఇన్సూరెన్స్ కట్టించు కొనబడును.
**పాపన చక్రవర్తి డాక్యుమెంట్ రైటర్**
ఫోన్ 9502424704, 08645 244992
సబ్ – రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురు, తుళ్లూరు

**వెలగపూడి**
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

**మందడం**
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

### హస్పటల్స్

**విజయవాడ**
ఆంధ్ర హస్పటల్, డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

**విజయవాడ**
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**విజయవాడ**
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

విశాఖపట్నం
చింతలూరు ఆయుర్వేద డా॥ విశ్వనాథ్
ఫోన్ :90329 90138

### వాణిజ్య ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**ఐనవోలు**
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**గమనిక :** క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.
– మేనేజర్

ప్రకటనలకు సంప్రదించండి 7680994755


# వర్మ దూకుడు

### ఎన్టీఆర్ 'అసలు కథ'





లేట్‌గా వచ్చినా లేటెస్ట్‌గా వచ్చాడని సినిమాలో డైలాగ్ కాని ప్రస్తుతం వర్మ మాత్రం ఆ డైలాగ్‌ను నిజం చేసే పనిలో పడ్డారు. ఎప్పుడో 'లక్ష్మీస్ ఎన్టీఆర్' పేరుతో సినిమాను ప్రకటించి ఒక మధ్యవయస్కురాలు గుమ్మం లోపల అడుగు పెడుతున్నట్లు పోస్టర్ విడుదల చేశాడు. ఆపై అక్కినేని నాగార్జునతో 'ఆఫీసర్'తో ఫిక్స్ అయ్యి, ఈ మధ్యలో మహిళా హక్కుల కార్యకర్తలను నానా మాటలు అని ఆపై కొంత కాలం మౌనంగా ఉన్న రాంగోపాల్ వర్మ లక్ష్మీపార్వతి ఎన్టీఆర్ జీవితంలోకి నిజాలనే సినిమాగా తీస్తా అంటూ ఎన్టీఆర్ సినిమాను రూపొందిస్తున్న క్రిష్ యూనిట్‌కు షాక్ ఇచ్చాడు. నాస్తికుడిని అంటూ దేవుళ్లను ఎగతాళి చేసే వర్మ అసలు సిసలు భక్తుడిలా తెల్లచొక్కా, ఎర్ర కండువా వేసుకొని, నుదుట కుంకుమ బొట్టుతో ప్రసాదం లడ్డుతో మీడియాకు స్టిల్స్ ఇచ్చి, ఎన్టీఆర్ నన్నిలా చేశాడంటూ కామెంట్ చేస్తూ, తిరుపతిలోనే సినిమాకు క్లాప్ ఇచ్చాడు. ఎట్టి పరిస్థితుల్లోనూ జనవరి 24న ఈ సినిమాను విడుదల చేస్తానని ప్రతిజ్ఞ కూడా చేశాడు. అంటే బాలకృష్ణ నటిస్తున్న ఎన్టీఆర్‌కు పోటీగా తన సినిమాకూడా వస్తుందని తేల్చి చెప్పాడన్నమాట.

అప్పుడెప్పుడో గోవిందా...గోవింద సినిమాకోసం తిరుపతి వచ్చానని అలా వచ్చి దేవుడి నగలు ఎలా దొంగిలించాలన్న విషయంపై సినిమా చేశానని ప్రేక్షకులకు గుర్తుచేశాడు. ఆసినిమా విడుదలకు సెన్సార్ నానా ఇబ్బందులు పెట్టిందని హిందీ సినిమాలు చేసుకుంటా ఇకపై తెలుగు సినిమాలు చేయనని శపథం చేసి కొన్నాళ్లు అక్కడే సినిమాలు తీశాడు కూడా. లక్ష్మీస్ ఎన్టీఆర్ సినిమా స్వర్గీయ నందమూరి తారక రామారావు గారికి ఇస్తున్న ఘన నివాళి అని ఎవరు ఎన్ని పేర్లతో ఎన్ని రకాలుగా తీసినా పైనున్న అన్నగారి ఆశీసులు మాత్రం తమ లక్ష్మీస్ ఎన్టీఆర్ కు మాత్రమే ఉంటాయని ఇది ఓపెన్ ఛాలెంజ్ అంటూ అన్న మాటలు పరోక్షంగా బాలయ్య తీస్తున్న ఎన్టీఆర్ బయోపిక్ ని ఉద్దేశించినవే అనిపించడం సహజం. ఎన్టీఆర్ గారి ద్వితీయ వివాహం తర్వాత జరిగిన ఘట్టాలను తీసుకుని అప్పుడు జరిగిన కీలక పరిణామాలను ప్రపంచానికి చాటి చెప్పడమే తన ఉద్దేశమని ప్రకటించి వీడియో పొడవునా ఎన్టీఆర్ గారి ఫోటోలు లక్ష్మి పార్వతితో పాటు చంద్రబాబుతో ఉన్నవి ఎక్కువగా పెట్టడం చూస్తే ఇందులో ఏం ఉండబోతోందో వర్మ చెప్పకనే చెప్పేసినట్టే. పైగా టైటిల్ కింద ట్యాగ్ లైన్ అసలు కథ అని పెట్టడం చూస్తే వర్మ రేపే చిచ్చు ఓ రేంజ్ లో ఉండేలా కనిపిస్తోంది. సినిమా ప్రారంభంలో లక్ష్మీ పార్వతి మాట్లాడుతూ ఇన్నాళ్లు నేను ఒక్కదాన్నే నిజాలు వెల్లడించేందుకు నానా అగచాట్లు పడ్డానని ఇప్పుడు సినిమా రూపంలో ప్రజలకు నిజాలు చెప్పాలని, ఆస్తులు కొడుకులు, పదవులు అల్లుళ్లు దక్కించుకున్నారని ఆమె విమర్శించారు. ఎన్టీఆర్, లక్ష్మీ పార్వతి పెళ్లిలో కేవలం చంద్రబాబు మాత్రమే ఉన్న ఫోటోను ఇప్పటికే ఆర్జీవీ రిలీజ్ చేశాడు. లక్ష్మీ పార్వతిగారి గురించి నాకు వేర్వేరు మంది వేర్వేరు అభిప్రాయాలు, వేర్వేరు ఉదంతాలు చెప్పారు. ఎన్టీఆర్ చనిపోయే ముందు ఒక ఇంటర్వ్యూలో ఆవిడ గురించి ఎనలేని గౌరవంతో మాట్లాడారు. అందుచేత ఆవిడను అవమానించడం అనుమానించడం వంటివి చేస్తే సాక్ష్యాత్తు ఎన్టీఆర్ గారిని అనుమానించి అవమానించినట్లే. లక్ష్మి పార్వతి గారి దగ్గర పని చేసిన పనివాళ్లను, వాళ్ల స్టాఫ్, అప్పటి ఆఫీసర్లను, పార్టీ మెంబర్లను, చివరకు ఆవిడ శత్రువులను కూడా ఇంటర్వ్యూ చేసి కళ్లు బైర్లు కమ్మే నిజాలను లోతుగా తవ్వి బయటకు తీశానని ఆయన వివరించారు. సినిమా వెనుక ఎటువంటి రాజకీయ ఉద్దేశ్యాలు లేవన్నారు. లక్ష్మి పార్వతి కోణంలో ఎన్టీఆర్ జీవితాన్ని చూపించబోతున్నా కాబట్టి ఈ చిత్రంలో పలు వివాదాస్పద అంశాలు ఉంటాయని భావిస్తున్నారు. ఎన్టీఆర్ పాత్ర కోసం ఇప్పటికే ముగ్గురిని షార్ట్ లిస్ట్ చేసిన వర్మ ఇంకా బెటర్ లుక్స్‌తో ఉండేవారి కోసం అన్వేషిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఇంకెంత దూకుడు ప్రదర్శిస్తాడో వర్మ...

## టీడీపీకి షాక్.. జనసేనలో చేరిన కీలకనేత!




**విశాఖపట్నం :** జనసేన పార్టీలో మరికొంతమంది నాయకులు చేరారు. శ్రీకాకుళం జిల్లాలో తుఫాను బాధితులను పరామర్శించేందుకు వచ్చిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను శుక్రవారం శ్రీకాకుళంలో కలిసి పార్టీ కండువాలను వేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ తరపున ఎలమంచిలి నుంచి పోటీ చేయాలని ప్రయత్నించి విఫలమైన సుందరపు విజయకుమార్ జనసేన పార్టీలోకి వెళ్లారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వారికి దగ్గరగా వుంటున్న పవన్‌కల్యాణ్ సిద్ధాంతాలు నచ్చాయని, ఆయనలా ప్రజలకు అండగా వుండేందుకు జనసేనలో చేరానని పేర్కొన్నారు. అలాగే మునగపాక తెలుగుదేశం పార్టీకి చెందిన దివంగత జెడ్‌పీటీసీ సభ్యుడు దాడి లక్ష్మీసత్యనారాయణ సతీమణి హెన్నా కూడా జనసేన పార్టీలో చేరారు. గోపాలపట్నానికి చెందిన బిల్డర్ విల్లా శ్రీనివాసరావు గతంలో ప్రజారాజ్యంలో పనిచేశారు. ఇప్పుడు జనసేనలో చేరారు. గాజువాక(మింది)కి చెందిన ఈటి రంగారావు, పాయకరావుపేటకు చెందిన శివదత్, యంగ్ ఇండియా ట్రస్టు ప్రతినిధి పి.వెంకట సురేశ్, విశాఖకు చెందిన న్యాయవాది చంద్రమౌళి తదితరులు పార్టీలో చేరారు. వైసీపీ మహిళా విభాగం ప్రతినిధి పసుపులేటి ఉషాకిరణ్ జనసేనలో చేరే సూచనలు కనిపిస్తున్నాయి. ఆ పార్టీ నుంచి ఆహ్వానం అందిందని సమాచారం. వైసీపీలో తగిన న్యాయం జరగకపోవడంతో ఆమె జనసేనలోకి వెళతారని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.

## 3లక్షలు పైగా 'యువనేస్తం' దరఖాస్తులు

**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన యువనేస్తానికి 3లక్షలకుపైగా దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటివరకూ 1,70,413 మందికి నిరుద్యోగభృతి చెల్లించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అక్టోబరులో అర్హులైన వారికి నవంబరు 1 నుంచి నిరుద్యోగభృతి చెల్లిస్తారు. ఈ పథకానికి అర్హులైన వారి సంఖ్య 3లక్షల20 మందికి చేరింది. ఇందులో స్వచ్ఛందంగా 10,378 మంది భృతిని వదులుకున్నారు. 1,24,324 మంది ఫిర్యాదులను పరిష్కరించగా, పెండింగ్‌లో మరో 35,767 ఉన్నాయి. పెండింగ్ సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని అధికారులకు మంత్రి నారా లోకేష్ సూచించారు. ఇతర రాష్ట్రాల్లో డిగ్రీలపై నిర్ధారణకుగాను ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని, అర్హులైన వారికి చిన్న చిన్న సమస్యలు అడ్డంకి కాకుండా చూడాలని ఆదేశించారు. పథకంలో నెలకొన్న సాంకేతిక సమస్యల్ని తొలగించేందుకుగాను అన్ని జిల్లాల్లో బ్యాంకర్లతో సమీక్షించాలని కోరారు.

## బోండా ఉమకు హైకోర్టు షాక్



**రాజధాని వార్తలు, విజయవాడ :** టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమమహేశ్వరరావుకు హైకోర్టు షాక్ ఇచ్చింది. బోండా దంపతులతో సహా 9 మందిపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో విజయవాడలో ఓ స్వతంత్ర్య సమరయోధుడి భూమిని ఎమ్మెల్యే బోండా అధికారం అడ్డుపెట్టుకుని కబ్జా చేశారని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఫోర్జరీ సంతకాలతో నకిలీ డ్యాక్యుమెంట్లు సృష్టించి తమ భూమిని ఎమ్మెల్యే బోండా కబ్జా చేశారని బాధితుడు రామిరెడ్డి కోటేశ్వరావు నగర కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ భూమి విషయంలో ఎమ్మెల్యే బెదిరింపులకు పాల్పడతున్నట్లు కూడా తెలిపారు. అయినా పోలీసులు ఎమ్మెల్యేపై కేసునమోదు చేయకపోవడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు.

# ఆన్‌లైన్ జోరు...



**ఆన్‌లైన్-ఆఫ్ లైన్ యుద్ధం**

దుర్గాదేవి విగ్రహం నుంచి... జీడిపప్పు, స్వీట్లు కావాలన్నా లభిస్తాయి. అంటే ఇంట్లో కూచునే కావాలనుకున్నది కొనేయచ్చు. కొన్ని బ్యాంకుల డెబిట్ కార్డ్ ఉపయోగిస్తే, 'క్యాష్ బ్యాక్' అంటే చెల్లించిన మొత్తంలో కొంత భాగం వాపసు కూడా వస్తోంది.

## ఈ-కామర్స్ దూకుడు

**దసరాకు ప్రారంభమైన డిజిటల్ దుకాణాలు దీపావళి, క్రిస్మస్, న్యూఇయర్, సంక్రాంతి వరకు ఏకధాటిగా సందడి చేయనున్నాయి, ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ నుంచి అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేవ్ వరకూ ఇంటర్నెట్‌లో పెద్ద పెద్ద షాపింగ్ సైట్లన్నీ మొబైల్ డిస్కౌంట్లు, టీవీ సేల్స్, బట్టల ఆఫర్లతో హోరెత్తిస్తున్నాయి. డిస్కౌంట్లు, రాయితీలు, ఇతర ఆకర్షణీయమైన ఆఫర్లు ఏదో ఒకటి కొనేయాల్సిందిగా ప్రేరేపిస్తున్నాయి.**

ప్రస్తుతం సంప్రదాయక షాపులకు వెళ్లాల్సిన అవసరమే లేకుండా పోయింది. డిజిటల్ షాపింగ్ ద్వారా వస్తువులు తెప్పించుకోవచ్చు, తాకి చూడచ్చు, ఆ అనుభూతి పొందచ్చు, నచ్చకపోతే తిరిగిచ్చేస్తే, మొత్తం డబ్బు వాపస్, దాని కోసం ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదు. డిజిటల్ షాప్ ఏజెంటు ఇంటికి వచ్చి మరీ అన్నీపూర్తి చేసి తీసుకెళ్తాడు. ఇక క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, లేదా నెట్ బ్యాంకింగ్ ఉపయోగించకూడదని అనుకున్నా ఫర్వాలేదు, ఇంటికి వచ్చి డబ్బు తీసుకుని వస్తువులు అందిస్తారు. ఏడాదంతా ఈ కంపెనీలు రకరకాల ఆఫర్ల ద్వారా అందరినీ ఊరిస్తుంటాయి. ఇప్పుడు వీటన్నిటి ద్వారా వినియోగదారులు లబ్ధి పొందుతుంటే, ఈ-కామర్స్ వేగంగా వృద్ధి చెందుతోంది. 2017లో 38.5 బిలియన్ డాలర్లు ఉన్న ఈ-కామర్స్ మార్కెట్ 2026లో 200 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఇండియా బ్రాండ్ ఈక్విటీ ఫౌండేషన్ వెల్లడించింది.

ఇక రీటైల్ అమ్మకాల విషయానికి వస్తే ఈ ఏడాది ఇవి 31 శాతం వృద్ధితో 23.7 బిలియన్ డాలర్ల వరకూ చేరుకుంటాయని అంచనా వేస్తున్నారు. డిజిటల్ షాపింగ్ వల్ల జరిగే అమ్మకాలలో సుమారు సగం(48 శాతం) అమ్మకాలతో ఎలక్ట్రానిక్ వస్తువులు( మొబైల్, టీవీ లాంటివి) అగ్ర స్థానంలో ఉన్నాయి. 29 శాతం అమ్మకాలతో బట్టలు రెండో స్థానంలో ఉన్నాయి.

ప్రస్తుతం ఇంటర్నెట్ ఉపయోగించేవారి సంఖ్య 50 కోట్లకు చేరింది. మరో మూడేళ్లలో ఈ సంఖ్య 82 కోట్లకు చేరుకుంటుందని, దీంతో డిజిటల్ షాపింగ్ చేసే వినియోగదారులు మరింత పెరుగుతారని డిజిటల్ అమ్మకదార్లు అంచనా వేస్తున్నారు.

### సంప్రదాయక దుకాణదారుల బేజారు


డిజిటల్ అమ్మకాలతో సంప్రదాయ దుకాణాల్లో వ్యాపారులు బేజారు చెందుతున్నారు. 'ఒకటి కొంటే ఒకటి ఉచితం' అని కొందరు, లక్కీ డ్రాలో బంగారు-వెండి కాయిన్స్ నుంచి ఎలక్ట్రానిక్ వస్తువులు వరకూ ఇస్తామని మరికొందరు చెబుతుంటారు. వీటిలో డిస్కౌంట్లు కూడా ఉంటాయి. అందుకే, ఈసారి దీపావళి అయినా చాలా బాగా ఉంటుందని వ్యాపారులు ఆశగా చూస్తున్నారు. కానీ, ఒక వైపు మార్జిన్ ఒత్తిడి, ఇంకో వైపు రాయితీలతో లాభాల కోత.. ఈ వ్యాపారులను వేధిస్తున్నాయి. అంతేకాదు, సంప్రదాయ దుకాణదారుల నిర్వహణ ఖర్చులు కూడా పెరిగాయి. అలాంటప్పుడు డిజిటల్ షాపింగ్‌కు పోటీగా రాయితీలు, లేదా అంతకంటే ఎక్కువ ఆఫర్లు ఇవ్వడం అంత సులభం కాదు. అంటే, సంప్రదాయ వ్యాపారులకు సవాళ్లు పెరిగాయి. అయితే, సంప్రదాయ వ్యాపారుల ఆశలు సజీవంగా నిలిపే విషయం ఒకటుంది. ఇప్పటికీ దేశంలో 90 శాతం పైగా నగదు లావాదేవీలే జరుగుతున్నాయి. సమాజంలో చాలా ఎక్కువ మంది డిజిటల్ షాపింగ్ సమయంలో తమ కార్డు లేదా బ్యాంక్ వివరాలు ఇవ్వడానికి వెనకాడుతున్నారు. అలాంటి వారి కోసం 'క్యాష్ ఆన్ డెలివరీ' ఉందనేది మరో విషయం. కానీ, వీటన్నిటి ద్వారా మార్కెట్లో షాపింగ్ చేసే ఆ అనుభూతి ఎలా లభిస్తుంది. 'షాపింగ్ వెళ్లాలి' అనే వినియోగదారుల ఆలోచనపై సంప్రదాయ వ్యాపారులు భారీ ఆశలు పెట్టుకుని ఉన్నారు. ఎవరు ఏం చేసినా, ఇక్కడ వినియోగదారుడే రాజు. అతడి మెప్పు పొందడమే కీలకం.

### ఆఫర్ల వలలో పడొద్దు

ఆఫర్లు ఉన్నాయికదా అని గుడ్డిగా వెళ్లిపోకూడదు. మనకి కనిపించే డిస్కౌంట్ ఆఫర్లు, స్కీంల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. కొన్ని వస్తువులపై టాక్స్ ఉండదు. ఆ వస్తువుల గురించి టాక్స్‌ల వివరాల గురించి తెలిపేందుకు మనకు ఇంటర్నెట్‌లో ఎన్నో వెబ్‌సైట్‌లు అందుబాటులో ఉన్నాయి.

### టెలీ బ్రాండ్లతో జాగ్రత్తం

'ఇది ఒక్క కిలో కొనగానే మరొక కిలో ఫ్రీ... సరిగా ఇప్పటి నుంచి పది నిమిషాలలో ఫోన్ చేస్తే ఇవి మీ సొంతమవుతాయి...' ఇలా గొంతు చించుకుని ప్రోడక్ట్‌లు అమ్మే షోలు మనం రోజూ టీవీలో చూస్తుంటాము. అలాంటి వాటితో జాగ్రత్త!



### వివరాలికివ్వకపోతే కేసు

కొన్ని వస్తువుల గురించి కొన్ని కంపెనీలు సరైన వివరాలు ఇవ్వవు. ఇలా మిస్‌లీడ్ చేసే ఆఫర్లు, యాడ్లు ఇచ్చే కంపెనీలపై కేసు పెట్టచ్చు.

### ఇ-సర్వీస్ టాక్స్ ఆప్షనల్

మీరేదయినా రెస్టారెంట్‌లో మంచి నీళ్లు తాగాలన్నా, లేదా వాష్‌రూమ్ వాడాలన్నా... ఇటువంటి వాటికి సర్వీస్ టాక్స్ కట్టడం అనేది కేవలం ఆప్షనల్ మాత్రమే. అంటే తప్పనిసరి కాదు!

### ధర, పన్ను ఇతర వివరాలు పరిశీలించండి

తెలివైన వినియోగదారులు తమ హక్కుల గురించి తెలుసుకుంటారు. ఏదైనా వస్తువులు కొనే ముందు.. వాటి ధర, పన్ను వివరాలు, అలాగే ఎక్స్‌పైరీ డేట్ లాంటివి తప్పకుండా చెక్ చేయాలి.

### మార్క్ ఎక్కడుంది?

ఏదైనా కొనేటప్పుడు సర్టిఫికేషన్ మార్క్ లాంటివి ఉన్నాయా లేదా అన్న విషయం తప్పకుండా చూడాలి.

### నకిలీలతో జాగ్రత్త

ఆన్‌లైన్ షాపింగ్‌లో మన బ్యాంకు డీటెయిల్స్ ఫిల్ చేసేటపుడు ఆ వెబ్‌సైట్ నమ్మదగినదా కాదా అని ఒకటికి రెండు సార్లు పరిశీలించండి. మనకి ఇంటర్నెట్‌లో అనేకరకాల ఫిషింగ్ ఫిల్టర్స్ లభిస్తాయి. అవి ఉపయోగిస్తే నకిలీ వెబ్‌సైట్ వివరాలు మనకి తెలుపుతాయి.

### బ్యాంక్ స్టేట్‌మెంట్ చెక్ చేయండి

ఆన్‌లైన్ షాపింగ్ చేశాక మీ బ్యాంకు స్టేట్‌మెంట్‌లను చెక్ చేస్తూ ఉండండి. ఎటువంటి పొరపాట్లు జరిగాయని తెలిసినా మీరు వెంటనే బ్యాంకును సంప్రదించచ్చు.

### క్రెడిట్ కార్డు బెస్టు

డెబిట్ కార్డు బదులు క్రెడిట్ కార్డు ఉపయోగించండి. ఎందుకంటే క్రెడిట్ కార్డుతో మనకి లభించే గ్యారంటీలు డెబిట్ కార్డుతో లభించవు. వినియోగదారులకు చట్టాల మద్దతు వినియోగదారుల హక్కులను కాపాడేందుకు అనేక చట్టాలు ఉన్నాయి. రకరకాల హెల్ప్ లైన్ నెంబర్‌లు అందుబాటులో ఉన్నాయి. అవి ఉపయోగించి కస్టమర్ ఫిర్యాదు చేయచ్చు. అయితే ఏదైనా మోసం జరిగితే ఆలస్యం చేయకుండా వెంటనే ఫిర్యాదు చేయాలి. ఆల్ ది బెస్ట్..

– బోస్



### లింకులతో జాగ్రత్త

కొన్ని ఆన్‌లైన్ పోర్టల్స్‌లో మనకి రకరకాల ఆకర్షణీయ ఆఫర్లంటూ కొన్ని అదనపు లింక్స్ కనబడతాయి. అత్యాశకు పోయి వాటిని క్లిక్ చేసి వాళ్ళు అడిగిన వివరాలు ఇస్తే అంతే సంగతులు! చాలా లింక్స్ మీ బ్యాంకింగ్ వివరాలు తెలుసుకునేందుకు వేసిన వల. అందులో పడద్దు.



## 24 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ఫెస్టివల్ సేల్

దీపావళి సందర్భంగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ మరో సారి బిగ్ సేల్స్‌తో కస్టమర్ల ముందుకు వస్తున్నాయి. ఈ రెండిటి సేల్స్ ఈ నెల 24 న ప్రారంభం కానున్నాయి. ఈ రెండుమాత్రమే కాకుండా మిగతా ఇ-కామర్స్ సైట్లు ఫెస్టివల్ సేల్‌కు రెడీ అయిపోయాయి. దసరా సీజన్‌లో నిర్వహించిన ఫెస్టివల్ సేల్స్‌లో దిగ్గజ సంస్థలైన ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ 5 రోజుల్లోనే రూ.15 వేల కోట్ల బిజినెస్ చేసాయి

**అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్**


దసరా సీజన్‌లో వేలకోట్ల బిజినెస్ చేసిన అమెజాన్ ఇప్పుడు దీపావళిని టార్గెట్ చేస్తూ, గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ ప్రకటించింది. అక్టోబర్ 24న మొదలయ్యే ఈ సేల్ అక్టోబర్ 28న ముగుస్తుంది. ఈ ఐదురోజుల సేల్‌లో భారీ ఆఫర్లను ప్రకటించింది అమెజాన్. ఎలక్ట్రానిక్స్, దుస్తులు, నిత్యావసర వస్తువులు, పుస్తకాలు, మొబైల్‌ఫోన్స్‌పై ఆకట్టుకునే ఆఫర్స్‌తో వినియోగదారులకు మళ్లీ గాలమేస్తోంది. ఈ సేల్‌లో అమెజాన్‌లో ఎక్స్‌క్లూజీవ్ లాంఛెస్ కూడా ఉండబోతున్నాయి. షియోమి రెడ్‌మీ 6ఏ ఫ్లాష్ సేల్ ప్రతీ రోజూ ఉంటుంది.


**క్రెడిట్ కార్డులపై క్యాష్‌బ్యాక్....**

ఐసీఐసీఐ, సిటీ బ్యాంక్ డెబిట్, క్రెడిట్ కార్డులపై క్యాష్‌బ్యాక్‌తో పాటు నో కాస్ట్, ఈఎంఐ సదుపాయం కూడా ఉంది. అమెజాన్ కస్టమర్లు రూ.5,000 కన్నా ఎక్కువ కొనుగోళ్లు చేస్తే రూ.250 క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. ఎప్పటిలాగానే అమెజాన్ ఫైర్ టీవీ స్టిక్, ఇకో స్మార్ట్ స్పీకర్లు డిస్కౌంట్‌లో లభిస్తాయి. అలెక్సా ఉన్న డివైజ్‌లు కూడా 70 శాతం వరకు డిస్కౌంట్‌పై లభించనున్నాయి. కిండిల్ సబ్‌స్క్రిప్షన్ కూడా తగ్గింపు ధరతో లభించనుంది. అసలు ధర రూ.2,388 కాగా ఆఫర్ ధర రూ.1,499 మాత్రమే.

# మేడి పండు మనస్తత్వం

**భారత దేశం సంప్రదాయాలకు, విలువలకు పుట్టినిల్లని, ఈ దేశంలో స్త్రీలను దేవతలుగా కొలుస్తారని చెబుతుంటారు.. కాని, అందుకు పూర్తి వ్యతిరేకంగా ప్రపంచంలో మహిళలకు ఏమాత్రం భద్రత లేని దేశంగా గుర్తింపు పొందింది. సమాజంలోని వ్యక్తుల ద్వంద్వ ప్రవృత్తే ఇందుకు కారణం అని చెప్పక తప్పదు. పైకి మంచిగా నటిస్తూ.. లోపల కీచకుడిని పోషిస్తుంటారు. ఈ తరహా పెద్ద మనుష్యుల అసలు రూపాన్ని బయటి ప్రపంచానికి పరిచయం చేస్తోంది రెండు సాదాసీదా పదాల మీ..టూ..**





పనిచేసే ప్రదేశాల్లో జరిగే లైంగిక దోపిడిని ప్రపంచానికి తెలియచేసేందుకు హ్యాష్‌ట్యాగ్‌తో మీ..టూ ప్రారంభించారు. అమెరికన్ నటి అలెస్సా మిలానో ప్రారంభించిన మీ..టూ మనదేశంలో ప్రకంపనలు పుట్టిస్తోంది. మిలానో 2017 అక్టోబరు16న మీటూ హ్యాష్ ట్యాగ్‌తో ఈ ప్రచారాన్ని ప్రారంభించగా, ప్రపంచ వ్యాప్తంగా దీనికి గుర్తింపు వచ్చింది. దీని ప్రేరణతో పదేళ్ల క్రిందట తనపై అఘాయిత్యాలకు పాల్పడ్డాడని బాలీవుడ్ నటి తనుశ్రీదత్తా విలక్షణ నటుడు నానాపటేకర్‌పై ఆరోపణలు గుప్పించడం బాలీవుడ్ ప్రపంచాన్ని నివ్వెర పరిచింది. అందుకు కారణం నానాపటేకర్ సాదా సీదాగా జీవితం గడపడంతోపాటు అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడంతోపాటు, రైతులకు అండగా ఉండటం కూడా ఒక కారణం. తనుశ్రీదత్తా ఆయనపై ఆరోపణలు గుప్పిస్తూ ఆయనలోని అసలు క్రూరస్వభావాన్ని కప్పిపుచ్చుకునేందుకే సామాజిక సేవ పనులు చేస్తుంటారని కడిగిపారేసింది కూడా.

హాలీవుడ్ నిర్మాత హార్వే విన్‌స్టీన్ (66) జరుపుతున్న లైంగిక దాడులపై మొదటిసారి 2017 అక్టోబర్‌లో న్యూయార్క్ టైమ్స్ ప్రచురిస్తూ, మూడు దశాబ్దాలుగా 80 మందికి పైగా నటీమణులపై అత్యాచారం, లైంగిక దాడి చేశాడని పేర్కొంది. విన్‌స్టీన్ తనపై జరిపిన లైంగిక దాడిని మిలానో ప్రస్తావించగా, సల్మా హేయక్, రోజ్ మెక్‌గౌన్, గ్వేనెత్ పాల్ట్రోన్‌లు తమపై అఘాయిత్యాలు జరిపాడని ఫిర్యాదు దాఖలు చేయగా, ఈ ఏడాది మే25న ఆయనను అక్కడి ప్రభుత్వం అరెస్టు చేసింది. విన్‌స్టీన్ లైంగిక దాడులపై అందించిన కథనాలకు న్యూయార్క్‌టైమ్స్, ది టైమ్స్‌కు సంయుక్తంగా పులిట్జర్ అవార్డు వరించింది. దీంతో ఇంతవరకు ఏం చేసినా తమకు తిరుగులేదనే పరిశ్రమల దిగ్గజాలకు భయం పట్టుకుంది. మీ..టూ హ్యాష్ ట్యాగ్‌తో అస్సామీ మిలానో విన్‌స్టీన్ అఘాయిత్య ఉదంతం పై తన బాధను పంచుకోగా అంజెలీనా జోలీ కూడా ఆమెకు మద్దతుగా నిలిచారు. సినిమా పరిశ్రమ, రాజకీయాలు, మీడియా వ్యక్తులు, ఉపాధ్యాయులు, ఒక్కటేమిటి ప్రతి సంస్థలోనూ ఈ తరహా వ్యక్తులు మహిళలపై లైంగిక వేధింపులు, దాడులకు పాల్పడుతున్నారు. అదీ కొన్నేళ్లుగా ..

**మీ..టూ**
**పుణ్యమా అని ఇప్పుడిప్పుడే మహిళలు తమ గుండె గాయాలను బయట పెట్టడానికి ముందుకొస్తున్నారు. వాస్తవం చెప్పాలంటే ఎంత ఉన్నత కుటుంబంలో పుట్టినా, ఎంత చదువుకున్నా.. ఎంత మంచి స్థానంలో ఉన్నా.. ఇలాంటి వేధింపులు ఎదుర్కోని మహిళలు ఉండరు.. అదే సమయంలో ఏదో ఒక సందర్భంలో ఏ యువతినీ ఏదో రకంగా వేధింపులకు గురిచేయని పురుషులు దాదాపుగా ఉండరు.**




సమాజాన్ని అత్యంత ప్రభావితం చేసే జర్నలిస్టు వృత్తిలో ఉంటూ అనేక వ్యాసాలతో గుర్తింపు, గౌరవం తెచ్చుకున్న సీనియర్ జర్నలిస్టు, అనేక పత్రికల్లో ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వహించిన ఎంజే అక్బర్ ప్రస్తుతం మీ..టూ ఆరోపణల నేపథ్యంలో తన మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. 20 మంది పైగా మహిళాజర్నలిస్టులు ఆయనపై ఈ ఆరోపణలు చేశారు. ముమ్ముందు వారి సంఖ్య మరింత పెరగవచ్చు. 1980 నుంచి 90 వరకు ది టెలిగ్రాఫ్,డక్కన్ క్రానికల్, ది ఏషియన్ ఏజ్ వార్తాపత్రిక సంపాదకుడిగా పనిచేశారు. ఆయనపై ఆరోపణలను జర్నలిస్టు ప్రియారమణి ప్రపంచం ముందుకు తీసుకు వెళ్లారు. అమెరికాలోని మహిళా జర్నలిస్టు మజిలీ డీపోయ్ కాంప్ మాట్లాడుతూ 2007లో ఆసియన్ ఏజ్‌లో పనిచేస్తుండగా 18ఏళ్ల వయస్సులో అక్బర్ తనపై లైంగిక హింసకు దిగాడని వెల్లడించారు. న్యూస్ రూం అధిపతులుగా పనిచేస్తున్న మరో ముగ్గురు కూడా ఇదే ఆరోపణలను ఆయనపై చేశారు. ప్రతిపక్షాలు, ప్రజల నుంచి నిరసనలు రావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆయన తన మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అయితే తాను అటువంటి పనులు చేయలేదని, తనపై ఆరోపణలు గుప్పించిన వారిపై అక్బర్ పరువునష్టం పిటిషన్ దాఖలు చేశారు. న్యాయస్థానంలో తనకు న్యాయం జరుగుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేయగా, బాధిత మహిళలు మాత్రం ఆయన రాజీనామాపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. లైంగిక వేధింపులు జరిగి ఎన్నాళ్లయినా మహిళలు ఆ బాధను మరచిపోలేక పోతున్నారని, అందువల్ల 10 నుంచి 20 ఏళ్లయినా తమపై జరిగిన వేధింపులను వెల్లడించవచ్చని కేంద్ర మంత్రి మేనకాగాంధీ మహిళలకు భరోసా ఇచ్చారు. ఇదే సమయంలో జాతీయ మహిళా హక్కుల చైర్మన్ మాట్లాడుతూ ఇప్పటికీ చాలా మంది తమపై జరిగిన అఘాయిత్యాలను తెలుపుతున్నప్పటికీ నిందితుల వివరాలు అందించడానికి మహిళలు భయపడుతున్నారన్నారు.

**మీ..టూపై ప్రతిస్పందించిన పురుషులు మాత్రం ఎప్పుడో జరిగిన వేధింపులపై ఇప్పుడు ప్రతిస్పందించాల్సిన అవసరం ఏమొచ్చిందని, మహిళలు మీటూను దుర్వినియోగం చేస్తున్నారని మండి పడుతున్నారు. ఏది ఏమైనా డబ్బు, పలుకుబడి, పదవులున్నాయని మహిళల ఆత్మగౌరవం దెబ్బతీస్తే తగిన ప్రతిఫలం చెల్లించే రోజు ఒకటి ఉందని మీ..టూ హెచ్చరిస్తోంది. – ఖాన్**

## ఎన్డీటీవీ పై రిలయన్స్ పరువునష్టం



**రాజధాని వార్తలు, అహ్మదాబాద్ :** రాఫెల్ ఒప్పందం కేంద్ర ప్రభుత్వానికి నిద్ర పట్టనివ్వకుండా చేస్తోంది. రాఫెల్ పై కేంద్ర ప్రభుత్వ వైఖరిని బట్టబయలు చేస్తూ ప్రముఖ జాతీయ మీడియా ఎన్డీటీవీ కథనం ప్రసారం చేసింది. ఇందులో అనిల్ అంబానికి చెందిన రిలయన్స్ గ్రూపునకు సంబంధం ఉందంటూ కథనాలు ప్రసారం చేసింది. దీంతో అనిల్ అంబానీ సంస్థ రిలయన్స్ గ్రూపు రూ.10వేల కోట్లు పరువు నష్ట దావా వేసింది. రాఫెల్ డీల్‌కు సంబంధించి అవాస్తవాలను, కట్టుకథలను ప్రసారం చేసిందని ఆరోపిస్తూ గుజరాత్‌లోని అహ్మదాబాద్ కోర్టులో రిలయన్స్ గ్రూపు పదివేల కోట్ల రూపాయలకు దావా వేసింది. ఈనెల 26న దీనిపై విచారణ జరగనుంది. ఎన్‌టీవీలో సెప్టెంబరు 29 న ప్రసారం చేసిన వీక్లీ ప్రోగ్రాం 'ట్రూత్ వెర్సస్ హైప్స్'పై ఈ కేసు ఫైల్ చేసింది. రిలయన్స్ గ్రూప్ వేసిన దావాపై ఎన్డీ టీవీ స్పందించింది. తాము ఎట్టి పరిస్థితుల్లో బెదిరేది లేదని తెలిపింది. న్యాయపోరాటానికి ఎన్డీటీవీ సిద్ధమని ప్రకటించింది. రిలయన్స్ ఆరోపణలను కొట్టిపారేసింది. ఆరోపణల్లో వాస్తవం లేదని ఎన్డీటీవీ వెల్లడించింది. ఒక వార్తా సంస్థగా సత్యాన్ని బయటపెట్టే బాధ్యత తమకుందనీ, స్వతంత్ర, న్యాయమైన జర్నలిజానికి తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసింది. అంతేకాదు ఇది మీడియాకు ఒక హెచ్చరిక అని ఎన్‌డీటీవీ వ్యాఖ్యానించింది. రాఫెల్‌పై విమర్శలు చేసినందుకు రాహుల్‌గాంధీతో సహా అనేక మందిపై కేసులు పెట్టిన అనిల్ అంబానీ రిలయన్స్ గ్రూప్ 'ది హిందూ' పై కూడా పరువునష్టం పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.


## శ్రద్ధాంజలి



అందరినీ అభిమానించే మహా మంచి మనిషి షేక్ సాదిక్ గారు స్వర్గస్తులైనారు. వారి అకల మరణానికి చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ...

మీ స్నేహితులు, ఆటోనగర్ అసోసియేషన్ సభ్యులు


Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 7680994755, Email : rajadhanivartalu1@gmail.com